# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 25 నవంబర్ 2024

Digital Edition



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలలో,మండలాలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969


## ప్రభుత్వాలు శాశ్వతం కాదు..

### పోలీసులకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హితవు

ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాంకుంట్ల సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమని బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. నాగర్‌కర్నూలు జిల్లా కల్వకుర్తి ప్రభుత్వ దవాఖాన మార్చురీలో ఉన్న సాయిరెడ్డి భౌతిక కాయానికి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నివాళులర్పించారు. సాయిరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు.అనంతరం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. తన చావుకు సీఎం రేవంత్ రెడ్డి బ్రదర్స్ కారణమని సాయిరెడ్డి తన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారని తెలిపారు. అయినప్పటికీ పోలీసులు 108 బీఎన్ఎస్ కింద కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. సీఎం బ్రదర్స్ రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వాలు శాశ్వతం కాదని.. రాజ్యాంగానికి లోబడి విధులు నిర్వహించాలని పోలీసులకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హితవు పలికారు. సాయిరెడ్డి మృతికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్యాయానికి గురైన వారి తరపున బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.



## ఇదేం పాలన బాబూ



ప్రజా గొంతుక డెస్క్ ఫీజులు కట్టకపోతే కాలేజీలకు రానివ్వడంలేదు..ఇదేం పాలన బాబూ అంటూ జగన్ సంచలన పోస్ట్ చేశారు. బాబు గారి కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని%ॐ%.మూడు త్రైమాసికాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ డబ్బులను పిల్లల చదువులకు చెల్లించకపోవడంతో చదువులు మానుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని ఆగ్రహించారు.చంద్రబాబుగారు వారిపై కక్షకట్టినట్టు వ్యవహరిస్తున్నారు. ఒంగోలు జిల్లా జె.పంగులూరులో ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక, ఫీజులు కట్టలేక పనులకు వెళ్తున్న విద్యార్థి కథనం నాకు ఆవేదన కలిగించిందని ట్వీట్ చేశారు జగన్. చంద్రబాబుగారు రాగానే అన్ని రంగాల్లోనూ తిరోగమనమే కనిపిస్తోంది. ముఖ్యంగా విద్యారంగాన్ని దారుణంగా దెబ్బతీశారనిమండిపడ్డారు.. అమ్మ ఒడిని, ఇంగ్లీష్ మీడియంను, 3వ తరగతి నుంచి టోఫెల్, 3వ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లు, సీబీఎస్ఈ, సీబీఎస్ఈ నుంచి ఐబీదాకా ప్రయాణం, 8వ తరగతి పిల్లలకు ట్యాబులు, బైజూస్ కంటెంట్, నాడు-నేడు ఇలా అన్నింటినీ రద్దుచేసి 1-12వ తరగతి విద్యార్థులను, వారి తల్లులను దెబ్బతీశారు

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ..

## స్పెషల్ గెస్ట్ గా ప్రియాంక గాంధీ?

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా వచ్చే నెల 9న జరిగే ముగింపు వేడుకలకు ఏఐసీసీ అధినేతలు సోనియా, రాహుల్‌తో పాటు ప్రియాంక గాంధీనీ ఆహ్వానించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం.అదే రోజు సెక్రెటేరియట్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణతల్లి విగ్రహావిష్కరణకు ఆమె స్పెషల్ గెస్ట్‌గా ఉంటే బాగుంటుందనే అభిప్రాయం పార్టీ లీడర్లలోనూ వ్యక్తమవుతున్నది. గతేడాది డిసెంబర్ 7న ఎల్బీ స్టేడియం వేదికగా జరిగిన సీఎం, మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవానికి ఆ ముగ్గురు లీడర్లు హాజరయ్యారు. ప్రస్తుత వేడుకలకు సైతం వారిని స్టేట్‌కు ఆహ్వానించాలనే ప్రయత్నంలో సీఎం ఉన్నట్టు తెలుస్తున్నది.సెక్రటేరియట్ ముందు ఏర్పాటు చేస్తున్న తెలంగాణతల్లి విగ్రహావిష్కరణ వేడుకను డిసెంబర్ 9న ఘనంగా నిర్వహించాలని సీఎం భావిస్తున్నారు. స్టాచ్యూను సోనియాగాంధీ చేతుల మీదుగా ఇనాగ్రేషన్ చేయించేలా ప్లాన్ చేస్తున్నారు. విగ్రహావిష్కరణ తర్వాత సెక్రటేరియట్ ఎదుట పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేయనున్నారు. అక్కడ పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనేందుకు కావాల్సిన స్థలం లేకపోవడంతో ట్యాంక్ బండ్ చుట్టూ ప్రత్యేకంగా స్ర్కీన్స్ ఏర్పాటు చేయనున్నారు. ఆ వేదిక నుంచి సోనియా, రాహుల్, ప్రియాంకలతో మాట్లాడించేలా షెడ్యూల్ తయారు చేస్తున్నట్టు సమాచారం. అయితే సోనియాగాంధీ అరోగ్య సమస్యల వల్ల రాష్ట్రానికి వస్తారో.. లేదోననే డిస్కషన్ సైతం పార్టీలో నడుస్తున్నది. విజయోత్సవాలకు రావాలని సోనియా, రాహుల్, ప్రియాంకలను ఆహ్వానించేందుకు రెండు, మూడు రోజుల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లనున్నారు.





## సమగ్ర సర్వేలో డేటా

## ఎంట్రీ దశ చాలా ముఖ్యం

ప్రజా గొంతుక డెస్క్ సమగ్ర సర్వేలో డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. రాంచీ నుంచి ఉన్నతాధికారులు, కలెక్టర్లతో సమగ్ర కుటుంబ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ లో భట్టి విక్రమార్క మాట్లాడారు. లాక్, వలసలు వారి వివరాలను సేకరించాలని ఉన్నతాధికారులు, కలెక్టర్లకు ఆదేశించారు. సమగ్ర సర్వే లో డేటా ఎంట్రీ దశ చాలా ముఖ్యమైందని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదని అధికారులకు తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయీ కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమబద్ధకరించుకోవాలని సూచించారు. అంతేకాకుండా.. వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలి అని తెలిపారు.

## మేం ప్రజాకోర్టులో గెలిచాం

ప్రజా గొంతుక డెస్క్ ప్రజాకోర్టులో గెలిచామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సంతోషం వ్యక్తం చేశారు. మూడు స్థానాల్లో మా అభ్యర్థులకు ప్రజలు ఆశీస్సులు అందించారని వారికి ధన్యవాదాలన్నారు.విజయానికి కార్యకర్తల కృషి, నాయకుల కష్టం ఉందన్నారు. బెంగళూరులో శనివారం మీడియాతో మాట్లాడారు. మా ప్రభుత్వ సాధనలను ప్రజలు విశ్వసించారన్నారు. కాంగ్రెస్ పార్టీ వాస్తవాలను ప్రజలు గమనించారన్నారు. బీజేపీ-జేడీఎసలు నిరంతరం తప్పుడు ప్రచారం చేసినా వారి పట్ల కనీస సానుభూతి చూపలేదన్నారు. మా ప్రభుత్వంతోపాటు నన్ను విమర్శలు చేసే పార్టీకి తగిన గుణపాఠం లభించిందన్నారు. ఏడాదిన్నర క్రిందట 135 స్థానాల్లో గెలుపొందామని ప్రస్తుతం మూడింటితో 138కి చేరిందన్నారు.శిగ్గావిలో ముస్లిం అభ్యర్థికి టిక్కెట్ ఇచ్చినప్పుడు వ్యతిరేకత వచ్చిందని అనంతరం అక్కడివారంతా కలసి పనిచేశారన్నారు. బీజేపీ మతతత్వపార్టీకి మద్దతు ఇవ్వరాదని తీర్మానించారన్నారు. చెన్నపట్టణలో కుమార స్వామి, దేవేగౌడలు చేసిన ప్రచారంను ప్రజలు నమ్మలేదన్నారు. దేవేగౌడతో ఎన్నో ఏళ్లు కలసి ఉన్నానని అయినా నాపట్ల తీవ్రమైన ఆరోపణలు చేశారన్నారు. నా గురి సిద్ధరామయ్య అంటూ అహంకారంతో మాట్లాడారన్నారు. 40ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, రెండుసార్లు సీఎంగా, డీసీఎంగా మంత్రిగా నేనెప్పుడూ అలా మట్లాడలేదన్నారు. ఎన్నికలలో కుటుంబమంతా ఏడ్చారని అయినా ప్రజలు మాకే ఓటు వేశారన్నారు.



## కలిసి పనిచేద్దాం

ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్ర ఎన్నికల్లో ఎన్డీయే మహాయుతి కూటమి ఘనవిజయం సాధించింది. దీంతో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి మరోసారి అధికారం చేపట్టనుంది. కాగా, ఎన్నికల సమయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మహారాష్ట్రలోని పది నియోజకవర్గాల్లో ఎన్డీయే తరపున ప్రచారం చేశారు.పవన్ ప్రచారం చేసిన అన్ని నియోజకవర్గాల్లో పవన్ మద్దతిచ్చిన ఎన్డీయే అభ్యర్థులు విజయం సాధించారు. ఈ నేపథ్యంలో తాజాగా మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై పవన్ కల్యాణ్ ట్విట్టర్వేదికగాస్పందించారు.మహారాష్ట్ర ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఎన్డీయే మహాయుతి కూటమికి అభినందనలు తెలిపారు. ఈ విజయం ప్రధాని మోదీ మీద మహారాష్ట్ర ప్రజలకు ఉన్న నమ్మకాన్ని తెలియచేస్తుందని%ॐ% నిజాయితీ, అభివృద్ధికే ప్రజలు ఓటేశారని పేర్కొన్నారు.దేవేంద్ర ఫడ్నవీస్, ఏక్‌నాథ్ శిండే, అజిత్ పవార్ నాయకత్వం ప్రజల్లో విశ్వాసం నింపిందని అన్నారు. ఎన్డీయే అభ్యర్థుల తరపున మహారాష్ట్రలో తాను ప్రచారం చేయడం గౌరవంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మరాఠా ప్రజలు చూపించిన ప్రేమ, అభిమానాలను మర్చిపోలేను అని.. ప్రజల కోసం, అభివృద్ధి కోసం మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కలిసి పనిచేద్దాం అంటూ ట్వీట్ చేసారు.



## దేశంలో ఏ ఉప ఎన్నికల్లోనూ పోటీ చేయం

ప్రజా గొంతుక డెస్క్ మహారాష్ట్ర, ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో పాటు ఉత్తరప్రదేశ్ ఉప ఎన్నికల ఫలితాలు వెల్లడైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆదివారం లక్నోలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కీలక ప్రకటన చేశారు.తమ పార్టీ దేశంలోని అన్ని ఉప ఎన్నికల్లోనూ పోటీ చేయదని మయావతి అన్నారు. ముఖ్యంగా యూపీ ఉప ఎన్నికల్లో పోటీ చేయదని తెలిపారు. ఉప ఎన్నికలలో ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయ కుండా నిరోధించడానికి ఎన్నికల సంఘం చర్యలు తీసుకునేంత వరకు తాము పోటీ చేయబోమని స్పష్టం చేశారు.మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలు కూడా ప్రశ్నార్థకమవుతున్నాయని మాయావతి చెప్పారు. దేశానికి ఇది ఆందోళనకరమైన పరిస్థితిలాంటిదని తెలిపారు. ఇటువంటి పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఎన్నికల సంఘం కొన్ని కఠినమైన చర్యలు తీసుకునే వరకు, తమ పార్టీఏ ఉప ఎన్నికల్లో పోటీ చేయదని నిర్ణయించిందని తెలిపారు



## యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ 2వ దశ లిస్టు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




తెలంగాణ ప్రభుత్వం మరో ముఖ్య ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ 2వ దశ లిస్టును విడుదల చేసింది. ఈ దశలో 26 అవి బోధన్.పెద్దపెల్లి.డోర్నకల్.సత్తుపల్లి.వైరా.కోదాడ. కొత్తగూడెం.నకిరేకల్.నాగార్జునసాగర్. తాండూర్.మక్తల్.రామగుండం. నారాయణపేట.జూకల్.చొప్పదండి. కల్వకుర్తి.నిజాంబాద్ రూరల్.వనపర్తి. చేవెళ్ల.జగిత్యాల్.వికారాబాద్.గజ్వేల్. ధర్మపురి.మెదక్.మేడ్చల్.ఆర్మూర్ నీయోజకవర్గాలకు స్కూల్స్ మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఇదివరకే 28 నియోజకవర్గాలకు మంజూరు చేసిన సర్కార్.రెండో విడతలో మరో 26 నియోజకవర్గాలలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు అనుమతులు మంజూరు చేసింది. అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులు ఒకే దగ్గర విద్యనభ్యసించడానికి ప్రభుత్వం ఈ పాఠశాలను ఏర్పాటు చేస్తోంది.

## సికిందల్లాపూర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దివ్య దర్శనం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 24:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, సికిందల్లాపూర్ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో కార్తీకమాసం ఆదివారం సందర్భంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులను నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ధనంజ శర్మ,ఆలయ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలునాటిన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్/ ఎలిగేడు




ఎలిగేడు మండలం దులికట్ట గ్రామంలో స్వామి వివేకానంద వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కె నామ్" కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్ సందనవేణి ఓమేష్ మొక్కలు నాటడంతో మనిషి జీవనానికి ఎంతో తోడ్పడుతుందనీ ప్రతి ఒక్క యువత బాధ్యతగా చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ మెంబర్ సందనవేణి ఓమేష్ ,వెంకటేష్ ,సాయిరాం, ఆదిత్య ,సాగర్ ,రాహుల్, తరుణ్, రిషి పాల్గొన్నారు.

## చండి గ్రామంలో ఆర్థిక సహాయం చేసిన పబ్బ మహేష్ గుప్తా.


శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 24:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,చండి గ్రామంలో ఇటీవల మరణించిన కుమ్మరి చిత్తరి కుటుంబన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు ఆపద్బాంధవుడు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి కుటుంబానికి తన సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యాంరెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి,కృష్ణ రెడ్డి,కుమ్మరి రాజయ్య, కుమ్మరి నర్సిములు, కుమ్మరి గోపాల్, చాకలి మల్లయ్య, కుమ్మరి గిరి, కుమ్మరి గోపాల్, కుమ్మరి బిక్షపతి,కుమ్మరి యాదగిరి కుమ్మరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సంయుక్త మోర్చాల రాష్ట్ర పదాధికారుల సమావేశం


ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్: నవంబర్:25



బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం హైదరాబాదులో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రివర్యులు శ్రీ జి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సంయుక్త మోర్చాల రాష్ట్ర పదాధికారుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్టి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కేతావత్ భాస్కర్ నాయక్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది

## ఆధార్ కార్డ్ ఫోన్ నెంబర్ తో లింక్ చేయండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




ప్రభుత్వ విధులు, బ్యాంకింగ్ లావాదేవీల వంటి ఆన్‌లైన్ సేవలకు ఆధార్ లింక్‌తో కూడిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ అవసరం. ఈ ఓటీపీ ఆధార్ వివరాలను నిర్ధారిస్తుంది. అదనంగా మొబైల్ కనెక్టివిటీ సేవలను సులభతరం చేస్తుంది. డిజిటల్ పనిలో ఎక్కువ పారదర్శకతను అందిస్తుంది..డిజిటల్ టెక్నాలజీ నేడు రోజువారీ జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగానికి ఆధార్ కార్డు తప్పనిసరి. ఆధార్ కార్డు లేకుండా ఎలాంటి అధికారిక పని జరగదు.ఆధార్ కార్డ్ ఎలా అవసరమో అదే విధంగా మీ మొబైల్ నంబర్‌ను ఆధార్‌తో లింక్ చేయడం చాలా అవసరం.ఎందుకంటే ఇది డిజిటల్ సేవల కోసం సురక్షితమైన ఓటీపీ ఆధారిత ప్రమాణీకరణను అందిస్తుంది.ఈ.క్య.వై.సి, ప్రభుత్వ విధులు, బ్యాంకింగ్ లావాదేవీల వంటి ఆన్‌లైన్ సేవలకు ఆధార్ లింక్‌తో కూడిన మొబైల్ నంబర్‌కు ఓటీపీ అవసరం. ఈ ఓటీపీ ఆధార్ వివరాలను నిర్ధారిస్తుంది. అదనంగా మొబైల్ కనెక్టివిటీ సేవలను సులభతరం చేస్తుంది. డిజిటల్ పనిలో ఎక్కువ పారదర్శకతను అందిస్తుంది. అవసరమైన సేవలకు అనుకూలమైన, సురక్షితంగా ఉంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.డేటా ప్రకారం, మొబైల్ నంబర్‌కు ఎన్ని ఆధార్ నంబర్‌లను లింక్ చేయవచ్చనే దానిపై ఎటువంటి పరిమితి లేదు. అయితే మీ స్వంత మొబైల్ నంబర్ లేదా మీరు సురక్షితమని భావించే నంబర్‌తో ఆధార్‌ను లింక్ చేయాలని యు.ఐ.డి.ఏ.ఐ సిఫార్సు చేస్తుంది.ఎందుకంటే లింక్ చేసిన మొబైల్ నంబర్‌కు పంపిన ఓటీపీ ఆధారంగా మీ ఆధార్‌కు రక్షణగా ఉంటుంది.

## చివరి గింజ వరకు కొంటాం..

సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య,డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం తిరుమలాపూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ కనకం మొగులయ్య డీసీసీ ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ప్రారంభించినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్య పడవద్దు వరి ధన్యాన్ని చివరి గింజ వరకు కొంటామని అన్నారు.ముఖ్యంగా దళారి చేతిలో మోసపోద్దని అన్నారు.సోనా రకంకు 500 బోనస్ ఇవ్వడం హర్షించదగ్గ విషయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపి అంజిలయ్య గౌడ్,కార్యదర్శి గోపాల్ నాయక్,మాజీ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్,జలీల్ భాయ్,మాజీ ఎంపీటీసీ ఆనందం,మాజీ సర్పంచ్ చిన్నయ్య, మాజీ ఉప సర్పంచ్ కుమ్మరి వెంకటయ్య,ఉమా శంకర్, మహేశ్వరం,డైరెక్టర్ కొండయ్య, భూపాల్,స్థానిక మాజీ ఎంపిటిసి సత్యనారాయణ,రైతులు, గ్రామస్తులు,పాల్గొన్నారు.

## ఆహారాన్ని వృథా చేయకండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం:నవంబర్:25

సొంత డబ్బులతో పానీపూరీ కొంటే ప్లేట్‌లోని నీళ్లు కూడా తాగుతారు.!

ఐస్‌క్రీం కొంటే మూతలు కూడా నాకుతారు.!




కాల్చిన వేరుశెనగ తీసుకుంటే పెంకు కూడా వదలరు.! మరి పెళ్లి వేడుకలకు వెళ్లిన తర్వాత ఆహారాన్ని ఎందుకు వృధా చేస్తారు?

ఒక తండ్రి తన జీవితమంతా ఆ ఆహారం కోసం కష్టపడి ఉండవచ్చు.

కడుపులోకి ఎంత కావాలంటే అంత తీసుకో.!

దయచేసి ఆహారాన్ని వృధా చేయకండి.

కాలే కడుపుని అడుగు ఆకలి విలువెంటో చెబుతుంది

## కుటుంబాలకు అండగా-ఆసరాగా ఉంటా.డా తెల్లం.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
నక్సలైట్లు హతమార్చిన కుటుంబాలను పరామర్శించిన డా?? తెల్లం.

వాజేడు పరిధిలో.నక్సలైట్లు హతమార్చడంతో ప్రాణాలువిడిచిన ఇరువురు కుటుంబ సభ్యులను నేడు ఆత్మీయంగా పరామర్శిస్తూకుటుంబానికి ఆత్మీయ భరోసాగా ఉంటామనిపిల్లల చదువులకు తోడ్పాటు అందిస్తామనిప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందేలా చూస్తామనికొంత ఆర్థికసాయం అందించిఆ కుటుంబాలపట్ల మనవతాదృక్పధంతో ఔదార్యం చాటుకున్న నియోజకవర్గ శాసనసభ్యులు.ప్రజావైద్యులు,సేవకులు తెల్లం వెంకటరావుఈ కార్యక్రమంలోస్థానిక పెద్దలు, మండల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,కుటుంబసభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ఆర్థిక చేయూత

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన జటావత్ లచ్చి మృతి చెందడంతో ఆమె కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సాయం అందించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బీసి కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, లచ్చి కుటుంబానికి రూ. 6,000 నగదు, 25 కిలోల బియ్యం, 5 కిలోల మంచి నూనె అందజేశారు.నిరుపేద కుటుంబానికి మద్దతు,లచ్చి కుటుంబం ఆర్థికంగా వెనుకబడి ఉండటంతో కాంగ్రెస్ నాయకుల ఈ సహాయం వారికి కొంత ఊరటను ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ తన సామాజిక బాధ్యతను ప్రదర్శిస్తూ ఈ ఆర్థిక చేయూతను అందించింది.పాల్గొన్న నాయకులుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోగుల భీమయ్య, సి. వెంకట్ రెడ్డి, నరసింహ్మా రెడ్డి, లాలమోని చంద్రయ్య, గుత్తి చంద్రయ్య, గుత్తి శేఖర్, నిరంజన్, శ్రీనివాస్ రెడ్డి, బాషమెని శేఖర్, సుభాన్ రెడ్డి, ఉద్దావత్ హంజనాయక్, రవినాయక్, సేవ్యనాయక్, మల్లయ్య, నరేష్, జాన్యనాయక్, గోర్యనాయక్, అంజినాయక్, లక్ష్మణ్, దీప్ల, పంతు, సకృ, మెహన్, దస్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.సామాజిక బాధ్యతకు ఆదర్శంగాఈ చర్య కాంగ్రెస్ పార్టీని సామాజిక బాధ్యత కలిగిన పార్టీగా చాటింది. బాధిత కుటుంబం ఈ సహాయంతో కొన్ని అవసరాలను తీర్చుకునే అవకాశం పొందింది.

## మండల ప్రజలకు ఆపద వస్తే ఆదుకుంటున్న మాజీ జడ్పిటిసి మహేష్ గుప్తా.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 24 :





మెదక్ జిల్లా.శివంపేట మండలం శభాష్ పల్లి గ్రామానికి చెందిన రెండు షేక్ మొయినుద్దీన్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన విషయం తెలుసుకున్న మహేష్ గుప్తా బాధిత కుటుంబాన్ని పరామర్శించి అన్ని విధాలుగా ఆదుకుంటానని 5,000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. అదే గ్రామానికి చెందిన ముస్కూరు సాయిలు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మహేష్ గుప్తా 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తాజా మాజీ సర్పంచ్ పార్వతి సత్యం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, ఉస్మాన్,నర్సింలు, యాదగిరి, రమేష్, స్వామి,రాజు, యాదగిరి, ఆంజనేయులు, బాలేష్,సురేందర్, శేఖర్, నరేష్, మధు, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్...





ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి మండలం రంగాపూర్, దేవునిపల్లి గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ,,కొనుగోలు చేసిన ధాన్యానికి కేంద్రాల్లో రైతులకు రశీదులు ఇస్తున్నామని తెలిపారు. రైతులకు 48 గంటల్లో ధాన్యం డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ 5 రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ చెల్లిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులెవరు అధైర్యపడవద్దని సన్నవడ్లు సాగు చేసుకున్న ప్రతి ఒక్కరికి బోనస్ అందుతుందని హామీ ఇచ్చారు. రానున్న యాసంగిలో తెగుళ్లను తట్టుకునే వరి రకాలను సాగు చేసుకోవాలని రైతులకు వివరించారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎలాంటి కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేఇస్తామని చెప్పారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది లేదని హెచ్చరించారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ చింతపండు సంపత్, మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి, , మాజీ సర్పంచులు, గంట రమేష్, కలబోయిన మహేందర్,కౌన్సిలర్లు అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, బొక్కల సంతోష్, అశోక్, నరేందర్, సరయూ, సతీష్,కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# శీత గాలి కోతలొద్దు..!

## డా యం.రాజీవ్,ఎం.డి. పల్మనాలజిస్ట్

### ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-



ఆలస్యంగానైనా చలి మొదలైంది. రాత్రివేళ, తెల్లవారుజామున వణికించేస్తోంది. ఈ కాలంలో దుప్పటి ముసుగేసుకుంటే హాయిగానే ఉంటుంది. వేడి వేడి బజ్జీలు, పకోడీలు తింటే సరదాగానే ఉంటుంది.కానీ చలికాలం శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు వంటి ఇబ్బందులనూ మోసు కొస్తుంది. విహారాల్లో చిన్న చిన్న జాగ్రత్తలతో వీటిని చాలావరకూ అదుపులో ఉంచుకోవచ్చు. ఆహారం మీద శ్రద్ధ పెడితే నిరోధకశక్తినీ పెంచుకోవచ్చు.ఆహారం జాగ్రత్తగా..చలిని ఎదుర్కోవటానికి శరీరానికి ఎక్కువ శక్తి అవసరం. ఇందులో ఆహారం పాత్ర కీలకం. అందువల్ల చలికాలంలో కాస్త ఎక్కువగా తినాల్సి ఉంటుంది. మనసు కూడా మిర్చీబజ్జీల వంటి చిరుతిళ్ల వైపు మళ్లుతుంటుంది. అయితే జంక్‌ఫుడ్‌తో బరువు పెరిగే ప్రమాదముంది. కాబట్టి చలికాలంలో ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. పిండి పదార్థాలు, ప్రొటీన్లు, కొవ్వులు శరీరానికి శక్తిని అందిస్తాయి. మనకు రోజుకు ఎంత శక్తినిచ్చే కేలరీలు అవసరమనేది పొడవు, బరువు, చేసే పనిని బట్టి ఆధారపడి ఉంటుంది. ఇవి మాత్రమే కాదు. వాతావరణ ఉష్ణోగ్రత కూడా ముఖ్యమే. చలికాలంలో శరీరం నుంచి వేడి బయటకు వెళ్లిపోతుంది. కాబట్టి శక్తినిచ్చే ఆహారం అవసరం. అందువల్ల చలి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో నివసించేవారు, ఆరు బయట పనులు చేసేవారు మామూలుగా కన్నా మరింత ఎక్కువ ఆహారం తీసుకోవాలి. అందుకే ఒకప్పుడు చలికాలంలో నువ్వులతో కూడిన పదార్థాలు ఎక్కువగా తీసుకుంటూ ఉండేవారు. నువ్వులు, అవిసె గింజలు.. బాదం, జీడిపప్పు, పిస్తా వంటి గింజపప్పులు (నట్స్) మంచి శక్తిని అందిస్తాయి. వీటిల్లోని మంచి కొవ్వులు చర్మం పగలకుండా కాపాడతాయి కూడా. అలాగే విటమిన్ ఇ, విటమిన్ డి కూడా లభిస్తాయి. ఇవి జీవక్రియలను ఉత్తేజితం చేయటంతో పాటు చర్మం ఆరోగ్యంగా ఉండటానికీ తోడ్పడతాయి. పొట్టుతో కూడిన తృణధాన్యాలూ మంచివే. ఇవీ శక్తిని అందిస్తాయి. కొన్ని మంచి విటమిన్లూ అందుతాయి.నిరోధకశక్తి బలోపేతంచలిలో సూక్ష్మక్రిములు ఎక్కువగా వృద్ధి చెందుతాయి. దీంతో జలుబు, ఫ్లూ వంటి ఇన్‌ఫెక్షన్ల ముప్పు పెరుగుతుంది. అంతేకాదు.. చలికాలంలో వాయు కాలుష్యమూ ఎక్కువే. వాహనాలు, పరిశ్రమల నుంచి వెలువడే నుసి పదార్థం పొగమంచుకు అంటుకుపోతుంది. దీనిలోని కాలుష్య కారకాలు పీల్చుకునే గాలితో పాటు ఊపిరితిత్తుల్లోకి వెళ్తాయి. ఇవీ చిక్కులు తెచ్చి పెడతాయి. కాబట్టి రోగనిరోధకశక్తిని పెంచుకోవటం ముఖ్యం. ఇందుకు మంచి ప్రొటీన్ బాగా ఉపయోగపడుతుంది. ఇది గుడ్డు, సరిగా ఉడికించిన చికెన్, చేపలు, మాంసంతో లభిస్తుంది. శాకాహారులైతే పొట్టుతో కూడిన పప్పులు, నూనెగింజలు, సోయా నగెట్స్, పాలు, పెరుగు వంటివి తీసుకోవచ్చు.విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ ఎ, విటమిన్ డి మంచి యాంటీఆక్సిడెంట్లు కూడా. జీవక్రియలకివి బాగా తోడ్పడతాయి. అలాగే కాలుష్య కారకాలు హాని చేయకుండా నిలువరిస్తాయి. కాబట్టి నిమ్మకాయ, బత్తాయి, నారింజ, జామ పండ్ల వంటివి ఎక్కువగా తీసుకోవాలి. బత్తాయి తింటే, నిమ్మరసం తాగితే జలుబు చేస్తుందనే అపోహ వద్దు. నిమ్మకాయ పచ్చడి కాకుండా తాజా నిమ్మకాయల రసమే తీసుకోవాలి. ఎరుపు క్యాప్సికం, పసుపు క్యాప్సికం, కీరా, క్యాబేజీలోనూ విటమిన్ సి ఉంటుంది. వీటిని సలాడ్ల రూపంలో తీసుకోవచ్చు.ఈ కాలంలో ఉసిరి విరివిగా లభిస్తుంది. ఇందులోనూ విటమిన్ సి మోతాదు ఎక్కువే. పైగా దీనిలోని విటమిన్ సి త్వరగా క్షీణించదు కూడా. రోజూ ఒక ఉసిరి ముక్క తిన్నా మేలే. ఎండు ఉసిరి అయినా తినొచ్చు,బొప్పాయి, క్యారెట్, గుడ్డు పచ్చసొన, గుమ్మడికాయ, చిలగడ దుంప, ఆకుకూరలతో విటమిన్ ఎ లభిస్తుంది.గింజపప్పులు, విత్తనాలు, నూనెగింజల్లో విటమిన్ ఇ ఉంటుంది.పాలు, నెయ్యి, వెన్న, మాంసం, చేపలు, గుడ్డు పచ్చసొన వంటి వాటిల్లో విటమిన్ డి ఉంటుంది. ఇది నువ్వుల్లోనూ దండిగా ఉంటుంది.ఇన్‌ఫెక్షన్లతో పోరాడటానికి జింక్ కూడా ముఖ్యమే. ఇది గుమ్మడి విత్తనాలు, చిక్కుళ్లు, మాంస పదార్థాల్లో ఉంటుంది. ఇప్పుడు జింక్ కలిపిన పదార్థాల ఉత్పత్తులూ అందుబాటులో ఉంటున్నాయి.గరం సూప్స్‌చలి నుంచి కాపాడుకోవటానికి సూప్స్ మేలు చేస్తాయి. గరం మసాలా, అల్లం, వెల్లుల్లి, మిరియాలు, శొంఠి, పసుపు పొడులను కలిపి ఆకుకూరలు, కూరగాయలతో సూప్ చేసుకోవచ్చు. ఇందులో కాస్త వెన్న లేదా నెయ్యి కూడా వేసుకోవచ్చు. ఇలాంటి సూప్స్‌ను వేడి వేడిగా తాగితే చలి నుంచి కాపాడుకోవచ్చు. జీవక్రియల వేగమూ పెరుగుతుంది.శ్వాస పదిలంగా..చలికాలంలో శ్వాసకోశ సమస్యలు.. ముఖ్యంగా ఉబ్బసం (ఆస్థమా), శ్వాసనాళాలు దెబ్బతినటం (సీవోపీడీ), ఊపిరితిత్తుల్లో కన్నాలు (బ్రాంకైక్టాసిస్), ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్ (ఐఎల్‌డీ) జబ్బులు ఉద్ధృతమయ్యే అవకాశం ఎక్కువ. కొందరికి కొత్తగానూ మొదలవ్వచ్చు. కాబట్టి మరింత అప్రమత్తగా ఉండాలి.చలికాలంలో తీవ్రమయ్యే శ్వాసకోశ సమస్యల్లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది ఉబ్బసం. ఇందులో దగ్గు, ఆయాసం, రాత్రి పూట పిల్లికూతల వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. సీవోపీడీ కూడా తక్కువదేమీ కాదు. ఆయాసం.. ముఖ్యంగా పనిచేస్తున్నప్పుడు శ్వాస సరిగా ఆడక పోవటం, పిల్లికూతలు, విడవకుండా దగ్గు వంటి వాటితో తీవ్రంగా వేధిస్తుంది. బ్రాంకైక్టాసిస్‌లో శ్వాసనాళాలు విప్పారి, కన్నాల వంటివి పడతాయి. దీంతో స్రావాలు లోపలే ఉండిపోయి, ఇన్‌ఫెక్షన్లకు దారి తీస్తుంది. దగ్గితే కళ్లె, రక్తం పడతాయి. ఇంటర్‌స్టిషియల్ లంగ్ డిసీజ్ ఒకప్పుడు తక్కువగా ఉండేది. కారణమేంటో తెలియదు గానీ ఇప్పుడిది ఎక్కువైంది. ఇందులో కార్బన్ డయాక్సైడ్, ఆక్సిజన్ మార్పిడి ప్రక్రియ దెబ్బతింటుంది. ఇలాంటి సమస్యలు గలవారితో పాటు కొత్తగా వీటి బారినపడ్డవారూ క్రమం తప్పకుండా మందులు వాడుకుంటూనే కొన్ని జాగ్రత్తలు పాటించటం తప్పనిసరి.ఇన్‌ఫెక్షన్ల బారినపడకుండా చూసుకోవటం చాలా ముఖ్యం. జలుబు వంటి ఇన్‌ఫెక్షన్లతో సమస్యలు తీవ్రం కావొచ్చు. సరైన సమయంలో, సరైన చికిత్స తీసుకోకపోతే జలుబుతో పుట్టుకొచ్చే స్రావాలు ఊపిరితిత్తుల్లోకి వెళ్లి, లక్షణాలు తీవ్రం కావొచ్చు.అత్యవసరమైతే తప్ప రాత్రిపూట, తెల్లవారుజామున దూర ప్రయాణాలు పెట్టుకోవద్దు. ప్రయాణాలు చేసేటప్పుడు కిటికీ పక్కన కూర్చోవద్దు. మంచి స్వెటర్లు వేసుకోవాలి. ముక్కుకు మాస్కులు ధరించాలి. వేసుకునే మందులు వెంట తీసుకెళ్లాలి.ఇంట్లో, ఆఫీసుల్లో విధిలేని పరిస్థితుల్లో ఏసీ వాడాల్సి వస్తే 24,25 డిగ్రీల ఉష్ణోగ్రతను నిర్ణయించుకోవాలి. ఏసీ గాలి నేరుగా ముఖానికి తగలకుండా చూసుకోవాలి. ఇంటిని చీపురుతో ఊడ్చొద్దు. తడి బట్టతో గచ్చు శుభ్రం చేసుకోవాలి. దుప్పట్లు, దిండ్లను శుభ్రంగా ఉంచుకోవాలి.అలర్జీలు గలవారు పడని వాటికి దూరంగా ఉండాలి. సాధారణంగా చలికాలంలో చల్లటి పదార్థాలు, మిఠాయిలు పడవు. వీటిని తీసుకోవద్దు. అగరుబత్తుల పొగ పడనివారు దూరంగా ఉండాలి.ఉబ్బసంతో బాధపడేవారు తమ పిల్లలనూ ఓ కంట కనిపెడుతూ ఉండాలి. చలి ప్రదేశాల్లో ఎక్కువగా ఆడకుండా చూసుకోవాలి. దుకాణాల్లో అమ్మే చిరుతిళ్ల వంటి వాటిల్లో అలర్జీ కారకాలు ఉండొచ్చు. జలుబు చేస్తే నిర్లక్ష్యం చేయొద్దు. ఇన్‌ఫెక్షన్ ఊపిరితిత్తుల్లోకి విస్తరిస్తే ఉబ్బసంగా మారొచ్చు. పై శ్వాసకోశ సమస్యలు గలవారిలో 20శాతం మంది ఉబ్బసంతోనూ బాధపడటం చూస్తున్నాం. అందువల్ల ముక్కుదిబ్బడ, ముక్కు కారటం, కళ్లు ఎర్రబడటం, దురద వంటి అలర్జీ లక్షణాలు కనిపిస్తే ఉబ్బసం కావొచ్చని అనుమానించాలి.ఆక్సిజన్ మీదుండే ఐఎల్‌డీ బాధితులు దూర ప్రయాణాలు చేయొద్దు. వీరికి ఇన్‌ఫెక్షన్లు వస్తే చికిత్స కష్టమవుతుంది. గుండె, కిడ్నీ జబ్బుల వంటివీ ఉన్నట్టయితే ఇంకా ఎక్కువగా జాగ్రత్తలు తీసుకోవాల్సి వస్తుంది.పొగతాగే అలవాటుంటే మానెయ్యాలి.కాలుష్యం గల ప్రాంతాలకు వెళ్లొద్దు.

## ఈ నెల 29 తేదీన బీఆర్ఎస్ దీక్షా దివస్

వికారాబాద్ జిల్లా ఇన్చార్జిగా పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

33 జిల్లాలోని అన్ని పార్టీ కార్యాలయాల్లో దీక్షా దివస్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




తెలంగాణ ఉద్యమ చరిత్రలో ముఖ్యమైన మలుపు తిరిగిన రోజుగా, కేసీఆర్ గారు 2009 నవంబర్ 29 న చేపట్టిన నిరాహార దీక్ష, తెలంగాణ సాధనకు దారితీసింది. ఈ సందర్భాన్ని గుర్తుచేసే దీక్షా దివస్ కార్యక్రమాలు ఈ నెల 29వ తేదీన 33 జిల్లాలోని అన్ని పార్టీ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించనున్నట్లు కేటీఆర్ తెలిపారు.కేటీఆర్ మాట్లాడుతూ, "కేసీఆర్ గారి నాయకత్వం అందరికీ స్ఫూర్తినిచ్చి, తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించింది. కాంగ్రెస్, బీజేపీతో కుదరని దుర్మార్గాలను ఎదుర్కొంటూ, ఈ కార్యక్రమం రెండు జాతీయ పార్టీలకు బుద్ధి చెప్పేందుకు ఒక నిర్దిష్ట సంకల్పంగా ఉంది" అన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పినవి:తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజుగా నవంబర్ 29 గుర్తించబడుతుంది.కేసీఆర్, న్యాయమూర్తులుగా వ్యవహరించి, సులభంగా అన్ని వర్గాలకు సమాన హక్కులు ఇచ్చే విధంగా తెలంగాణను జాతీయ రాజనీతిలో నిలబెట్టారు.తీక్షా దివస్ ద్వారా కాంగ్రెస్, బీజేపీ నుంచి తెలంగాణ ప్రజలను కాపాడటం లక్ష్యంగా చేపట్టారు.ఈ కార్యక్రమాల నిర్వహణ కోసం, ఈ నెల 26న అన్ని జిల్లాల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించనున్నారు. 29న ఘనంగా దీక్షా దివస్ నిర్వహించడంతో పాటు, డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం మేడ్చల్‌లో జరగనుంది.అందరికీ పిలుపు:ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేయాలి

ప్రైవేట్,కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలి పి వై ఎల్ – పి ఓ డబ్ల్యు డిమాండ్

ప్రజా గొంతుక నవంబర్ 24 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి




ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఫీజుల దోపిడీని అరికట్టాలని,ప్రభుత్వ హాస్పిటల్స్ బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పి ఓ డబ్ల్యు,పి వై ఎల్ జిల్లా కార్యదర్శిలు కచ్చెల కల్పన, కోర్సా రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం నాడు అశ్వరావుపేట మండలంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కార్యాలయంలో ప్రగతిశీల మహిళా సంఘం,ప్రగతిశీల యువజన సంఘల ఉమ్మడి సమావేశం నూప సరోజిని అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టేందుకు పి.వై.ఎల్,పి.ఓ.డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కచ్చెల కల్పన,కోర్సా రామకృష్ణ మాట్లాడుతూ.ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు.దీనిని ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో,మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని,అలాగే హెల్త్ ఇన్సూరెన్స్ లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అన్నారు.డయాగ్నొస్టిక్ సెంటర్లపై మెడికల్ మాఫియాపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు.ప్రభుత్వ హాస్పిటల్స్ ఖాళీగా ఉన్న డాక్టర్స్,నర్సులు,ల్యాబ్ టెక్నిషియన్స్ పోస్టులు భర్తీ చేయాలి హాస్పిటల్స్ అన్నిరకాల వైద్య పరీక్షల సౌకర్యం కల్పించాలి,అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలి జిల్లా హాస్పిటల్లన్నీ ఆధునిక వైద్య పరికరాలతో సూపర్ స్పెషాలిటీలతో వైద్య సేవలందించాలి.ప్రాథమిక,ఏరియా హాస్పిటల్స్లో వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి.ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు.ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడీని అరికట్టేందుకు పి.వై.ఎల్,పి.ఓ.డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు పాల్వంచ డివిజన్ నాయకురాలు టి దుర్గ,కె పద్మ,కె లక్ష్మి,కె భూలక్ష్మి,జి గంగా ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ నాయకులు కాక వెంకటేష్,కుంజ అర్జున్,బడిస లక్ష్మణ్ రావు,నిలం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ మినీ స్టేడియానికి మహర్దశ

స్టేడియం అభివృద్ధికి రూ. 2.75 కోట్ల నిధులు

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో







షాద్ నగర్ నియోజకవర్గంలోని మినీ స్టేడియం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 2.75 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అథ్లెటిక్ ట్రాక్, వాకర్స్ ట్రాక్, జిమ్ పరికరాలు, ఇంటర్నెట్ సదుపాయాలు తదితర ఆధునిక సౌకర్యాలను కల్పించనున్నారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హామీ నెరవేర్చిన తీరుఅసెంబ్లీ ఎన్నికల సమయంలో క్రీడాభిమానులకు, యువకులకు ఇచ్చిన హామీని నెరవేర్చుతూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కృషితో ఈ నిధులు మంజూరయ్యాయి. కాంగ్రెస్ యువ నాయకులు కే. పురుషోత్తం రెడ్డి, అందె మోహన్, సయ్యద్ ఖదీర్, కబీర్ అహ్మద్, మరియు చిన్న పాల్గొన్న మీడియా సమావేశంలో ఈ విషయాన్ని వివరించారు.క్రీడలకు ప్రాధాన్యంకాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో క్రీడలకు పునరుజ్జీవం లభిస్తోందని నాయకులు పేర్కొన్నారు. షాద్ నగర్ మినీ స్టేడియం అభివృద్ధి, కొందూరు మండలంలో 7.17 ఎకరాల భూమి కేటాయింపు వంటి నిర్ణయాలు దీన్ని నిరూపిస్తున్నాయి.సంబరాలునిధుల మంజూరు నేపథ్యంలో స్టేడియం ప్రాంగణంలో ఆదివారం యువకులు, క్రీడాభిమానులు బాణసంచా కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మరియు ఎమ్మెల్యే శంకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.తదుపరి ప్రణాళికలుస్టేడియం పనులు త్వరలో ప్రారంభమవుతాయని, ఇవి క్రీడాభిమానులకే కాక, నియోజకవర్గ యువతకు మరింత ప్రోత్సాహాన్ని అందించనున్నాయని చెప్పారు.

## శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజ

సాయి స్వామి పెళ్లిరోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





శంషాబాద్ మున్సిపాలిటీలోని మణికంఠ కాలనీలో గల శ్రీ మణికంఠ దేవాలయం లో ఆదివారం ఉదయం, సాయి గురు స్వామి పెళ్లిరోజు సందర్భంగా, కిట్టు గురుస్వామి మహేష్ ఆధ్వర్యంలో శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించబడింది. ఈ పూజతో పాటు అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ మహా పూజలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొని, అయ్యప్ప నామస్మరణలతో ఆలయ పరిసరాలను భక్తిమయం చేశారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ఉత్సాహంగా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్నారు.అన్నదాన కార్యక్రమం ద్వారా అన్న అయ్యప్పులకు సేవ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు నిర్వాహకులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సాయి గురు స్వామి దంపతులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహా పాదయాత్రగా శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని దిగ్విజయంగా శంషాబాద్ చేరిన గణేష్ గురు స్వామి

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో,



రాజేంద్ర నగర్ నియోజకవర్గంలోని, శంషాబాద్ మున్సిపాలిటీలోని బహదూర్ అలీ మాక్త నివాసముండే, గణేష్ గురు స్వామి గత నెలలో శ్రీ శబరిమలికి మహాపాదయాత్రగా బయలుదేరిన గణేష్ గురు స్వామి, దిగ్విజయంగా ఈ పయనాన్ని పూర్తి చేసి, శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామిని దర్శించుకున్న అనంతరం శంషాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా, శ్రీ మణికంఠ అయ్యప్ప స్వామి సన్నిధానం స్వాములు గణేష్ గురు స్వామిని శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో తోకల శశిధర్ యాదవ్ గురు స్వామి, చిన్న గురుస్వామి, విక్కీ స్వామి మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ నిర్మల్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు


ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పానుగంటి పర్వతాలు
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




నిర్మల్ జిల్లాలో ఏఐటీయూసీ (ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) ఆధ్వర్యంలో నిర్వహించిన రాజకీయ శిక్షణ తరగతులలో సంఘం చరిత్ర, కమ్యూనిస్టు ప్రణాళిక పై ప్రత్యేకంగా రెండు క్లాసులు నిర్వహించారు.ఈ క్లాసులను ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పానుగంటి పర్వతాలు బోధించారు. శ్రామికుల సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టు సిద్ధాంతాలు, ఐక్యపాటపట్టే శ్రామికోద్యమం ఆధారంగా దిశానిర్దేశం అందించారు.తరగతులలో జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు, శ్రామిక సంఘ ప్రతినిధులు పాల్గొని, శ్రామికుల హక్కుల సాధనలో ఉద్యమ చరిత్ర, ప్రణాళికలపై అవగాహన పొందారు.ఈ శిక్షణ కార్యక్రమం సంఘపరమైన ఐక్యతను బలోపేతం చేయడంలో ముఖ్యభూమిక పోషిస్తుందని, భవిష్యత్ ఉద్యమాలకు ఇది ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజ

అయ్యప్ప స్వాములకు అన్నదాన సేవ – తీగల శివ కుమార్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో




శంషాబాద్: శంషాబాద్ మున్సిపాలిటీలోని మణికంఠ కాలనీలో ఉన్న శ్రీ మణికంఠ దేవాలయంలో ఈ రోజు ఉదయం, సాయి గురు స్వామి పెళ్లిరోజు సందర్భంగా, కిట్టు గురుస్వామి మహేష్ ఆధ్వర్యంలో శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తీగల శివ కుమార్ ముదిరాజ్ అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు, ఆ తరువాత అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ మహాపూజలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొని, అయ్యప్ప నామస్మరణలు చేస్తూ ఆలయ పరిసరాలను భక్తిమయం చేశారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ఉత్సాహంగా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అన్నదాన కార్యక్రమం ద్వారా అయ్యప్పులకు సేవ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది, దీంతో నిర్వాహకులు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సాయి గురు స్వామి దంపతులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## జీవో 317 బాధితులకు న్యాయం చేయాలి : తపస్ మహిళా అధ్యక్షురాలు స్వరూప రాణి

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 24 :



మెదక్ లో తపస్ మహిళా విభాగం విలేకరులతో మాట్లాడుతూ జీవో 317 బాధితులకు న్యాయం చేస్తామని ప్రభుత్వం చెప్పిన , మంత్రివర్గ ఉప సంఘం ఆమోదించిన తర్వాత కూడా జాప్యం జరుగుతుందని,వారికి వెంటనే న్యాయం చేయాలని, ఎన్నికల సమయంలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తానని ఇచ్చిన ఆమెని నిలబెట్టుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మహిళా నాయకులు మాధవి, రేఖ, విజయ,సుమతి, ఝాన్సీ, సంగీత, సంధ్య, వసంత,ప్రశాంత తదితరులు పాల్గొన్నారు.

## ఆంటీ మైక్రోబియల్ వారోత్సవాలు.... వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్న ప్రసన్న కుమారి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





ప్రపంచ ఆంటీ మైక్రోబియల్ వారోత్సవాల ముగించు కార్యక్రమం సందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి వాక్ తాన్ ర్యాలీ నీ పురవీధుల గుండా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి అన్న ప్రసన్న కుమారి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెద్దపల్లి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సరైన డాక్టర్ దగ్గర పరీక్ష చేయించుకుని సరియైన ఆంటీ బయాటిక్స్ మందులు సరైన డోసులో పూర్తి కాలం వాడాలని అని అన్నారు. సూక్ష్మజీవుల ఇన్ఫెక్షన్ బారిన పడకుండా చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మలవిసర్జన తర్వాత వంట వండుటకు ముందు ఆహారం భుజించుటకు ముందు చేతులు సబ్బుతో పరిశుభ్రం చేసుకోవాలన్నారు. ఒకరు వాడే మందులు మరి ఒకరు వాడకూడదు అని అన్నారు. ఈ విషయంలో ప్రజలు అవగాహన పెంచుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి కిరణ్ డిప్యూటీ డిఎం ఎచ్ ఓ, మంథిని , స్థానిక వైద్యులు డాక్టర్ శ్రవణ్, డాక్టర్ మమత, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ కిరణ్, అనిల్ క్వాలిటీ మేనేజర్, వెంకటేశ్వర్లు డిప్యూటీ డెమో, రాజేష్ ఎం పి హెచ్ ఈ ఓ మరియు పి ఎచ్ సి రాగినేడు రాఘవపూర్ యు పి ఎచ్ సి పెద్ద పెల్లి ఆరోగ్య కార్యకర్తలు ఆశలు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు.



## ఉమ్రా కువెళ్లాలంటే అదృష్టం ఉండాలని

శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి 50 మందితో బయలుదేరిన ఉమ్రా యాత్ర
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి 50 మంది ముస్లిం వ్యక్తులు ఉమ్రా యాత్ర కోసం బయలుదేరారు. ఈ సందర్భంగా, హపేజ్ మొహమ్మద్ ఫయాజ్ అలీ మీడియాతో మాట్లాడుతూ, ఉమ్రాకు వెళ్లేందుకు ఉన్న డబ్బులతో పటు, అదృష్టం ఉండాలి అని అన్నారు."దైవ నిర్ణయమే ఉంటేనే ఉమ్రా చేయగలమని, జీవితంలో ఒక్కసారైనా మక్కా మదీనాను దర్శించుకోవాలని ఆశిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.అలాగే, ఆల్ మీజాన్ ట్రావెల్స్ ద్వారా తెలంగాణ, కర్ణాటక, ఆంధ్ర ప్రాంతాల నుండి ముస్లిం సోదరులు ఈ యాత్రకు ఇష్టపడుతున్నట్లు చెప్పారు. యూఎస్ఏ, కెనడా దేశాల నుండి కూడా ముస్లిం సోదరులు ఈ ట్రావెల్స్ ద్వారా వచ్చారని వివరించారు.ఉమ్రా లో మక్కా మదీనాలో ప్రత్యేక ప్రార్థనలు చేసామని, అల్లాహ్‌కి ఇష్టపూర్వకంగా ప్రార్థనలు చేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా, 50 మంది ఉమ్రాకు బయలుదేరిన వ్యక్తులను వారి కుటుంబ సభ్యులు ఎయిర్పోర్ట్‌లో సెండ్ ఆఫ్ చేశారు.జాయిద్ ఉద్దీన్ మరియు ఆల్ మీజాన్ బ్రాంచ్ మేనేజర్ జి.ఎం. ఖాన్ వారు కూడా వారికి సెండ్ ఆఫ్ చేశారు.

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

విజయవంతంగా కొనసాగుతున్న ఉచిత కంటి వైద్య శిబిరం
ప్రజా గొంతుక /రంగారెడ్డి జిల్లా బ్యూరో







ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ %ూ ూూూఖ – జ.ూ.ూ% సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ఆరు రోజులుగా విజయవంతంగా కొనసాగుతుంది. వివరాలు:రెండు రోజులుగా కంటి శుక్లాల ఆపరేషన్లు కొనసాగిస్తున్నాయి.ఇప్పటివరకు 57 మంది పేషెంట్లకు విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి చేశారు.27వ తేదీ బుధవారంతో కంటి శుక్లాల ఆపరేషన్ల ప్రక్రియ కొనసాగనుంది.25వ తేదీ సోమవారంతో (రేపటి నుంచి) కంటి పరీక్షల ప్రక్రియ ముగియనుంది.శిబిరం విజయం:ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా 4200 మందికి పైగా పేషెంట్లు సేవలను అందుకున్నారు.వీరిలో 3000 మందికి కంటి పరీక్షలు, 2200 మందికి పైగా కంటి అద్దాలు పంపిణీ చేయబడ్డాయి.120 మందికి పైగా పేషెంట్లు కంటి శుక్లాల సర్జరీకి అయ్యారు.27 వరకు ఆపరేషన్లు పూర్తి చేయాలని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు:మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోలీస్ చంద్రశేఖర్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు: రచ్చ శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర శేఖర్, మల్లేష్ నాయక్, కొండల్ రెడ్డి, అభినవ్ రెడ్డి, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, మల్లయ్య, శేఖర్, యాదయ్య, శ్రీపతి, తరుణ్ స్వామి, శ్రీను, మహేష్, కాకిశివ, కళ్యాణ్,ఇతరులు.

## బిజెపి ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి





పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మహిళా మోర్చా జిల్లా సభ్యత ఇంచార్జ్ సోమారపు లావణ్య ఆధ్వర్యంలో గ్రామంలోని ఇంటింటికి తిరిగి బిజెపి ప్రాథమిక సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ యాదవ్,పోల్సాని సంపత్ రావు, రామన్న పెద్దపెల్లి ఇంచార్జ్ ఒల్లే తిరుపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడిపూజ

అయ్యప్ప స్వాములకు అన్నదాన సేవ – తీగల శివ కుమార్
రాజేంద్రనగర్:నవంబర్ 24(ప్రజా గొంతుక )







శంషాబాద్ మున్సిపాలిటీలోని మణికంఠ కాలనీలో ఉన్న శ్రీ మణికంఠ దేవాలయంలో ఈ ఆదివారం ఉదయం సాయి గురు స్వామి మరియు కిట్టు గురుస్వామి మహేష్ ఆధ్వర్యంలో శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తీగల శివ కుమార్ ముదిరాజ్ అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు, ఆ తర్వాత అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ మహాపూజలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొని, అయ్యప్ప నామస్మరణలు చేస్తూ ఆలయ పరిసరాలను భక్తిమయం చేశారు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి, ఉత్సాహంగా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం ద్వారా అయ్యప్పులకు సేవ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడినందుకు సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, నార్సింగ్ మార్కెట్ కమిటీ ఎక్స్ దూడల వెంకటేష్ గౌడ్, సుష్మ మహేందర్ రెడ్డి, బులెట్ రాజు గౌడ్, బోలే నాథ్ శేఖర్ గౌడ్, శేఖర్ ముదిరాజ్, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బాబు రమేష్ బంటి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాయి గురు స్వామి దంపతులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్రంలో రైతులు గిరిజనులు, దళితులు ఆదివాసీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా మహబూబాబాద్ జిల్లాలో జరిగే రైతు ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి:మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:






రాష్ట్రంలో రైతులు గిరిజనులు,దళితులు మరియు ఆదివాసీలపై జరుగుతున్న దాడులకు నిరసనగా 25.11.2024 మహబూబాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గారి అధ్యక్షతన తలపెట్టిన గిరిజన రైతు ధర్నా సోమవారం ఉదయం 10 గంటలకు మహబూబాబాద్ లో జరుగును.మా స్వగృహం క్యాంపు కార్యాలయం(నివాసం)నుండి సోమవారం ఉదయం 7 గంటలకు బయలుదేరును.కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు,మహిళా నాయకురాలు,యూత్ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వరంగల్ తొలి మేయర్,వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ వరంగల్ తూర్పు ఇన్చార్జి నన్నపునేని నరేందర్ కోరారు.

## సమాచార హక్కు చట్టం పైన సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడం కోసం కృషి చేస్తా : విముక్త చిరుతల కక్షి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కన్నాల రవికుమార్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



సమాచార హక్కు చట్టం పైన సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడం కోసం కృషి చేస్తానని. విముక్త చిరుతల కక్షి వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడు కన్నాల రవికుమార్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో సమాచార హక్కు చట్టం యొక్క ఉపయోగాలు ఏ విధంగా చట్టాలు ఉపయోగించుకోవాలి అనే విషయాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.సామాన్య ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా అధికారుల నుండి మనం దరఖాస్తు ఇచ్చి తగిన సమాచారం పొందవచ్చు అని అన్నారు.సమాచారం తగిన సమయంలో ఇవ్వాలని లేనిచో అప్పిలేటు అధికారికి ఇవ్వాలని మాకు అడిగిన సమాచారం ఇచ్చి అధికారులపై చర్యలు తీసుకోవాలని కన్నాల రవికుమార్ అన్నారు.

# "గోర్ మళావ్" బహిరంగ సభను విజవంతం చేద్దాం

బంజారా జాతి సాంప్రదాయానికి రక్షకులుగా ఉంటూ జాతి ఔన్నత్యం కోసం కృషి చేస్తాంటీఎస్ జేఏసీ కన్వీనర్ కేతావత్ గాంగ్యానాయక్,టీజీయూఎస్ జిల్లా బాధ్యులు తిమ్యానాయక్ "గోర్ మళావ్" వేదికగా ఏక్ వాత్,ఏక్ సాత్,ఏక్ వాత్ నినాదంతో ముందుకు సాగుతాం"లాలు నాయక్,డాక్టర్ రాజు నాయక్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని వివిధ తండలబంజారా నాయకులుతెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా,గుడితాండాలో దేశవ్యాప్తంగా ఉన్న బంజారా,లంబాడీ జాతి ఐక్యతా కోసం లక్షలాదిమంది ప్రజానీకంతో భారీ సమ్మేళనం నిర్వహించారు."గోర్ మళావ్" పేరుతో సంగారెడ్డిలో భారీ బహిరంగ సభను నిర్వహించడంతో ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా,పరిగి నియోజకవర్గం నుంచి వేలాదిమంది తరలివెళ్ళడం జరిగింది.ఈ సందర్భంగా గిరిజన ఉపాధ్యాయుల సంఘం జిల్లా బాధ్యులు తిమ్యానాయక్,టీఎస్ జేఏసీ కన్వీనర్ గాంగ్యానాయక్ మాట్లాడుతూ మా బంజారా, లంబాడ సాంస్కృతిని, సాంప్రదాయాన్ని పరిరక్షించుకోవడానికి, జాతి ఐక్యత కోసం గోర్ సిక్వాడీ ఆధ్వర్యంలో తలపెట్టిన "గోర్ మళావ్" సభను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.రాజకీయంలో, విద్యలో,ఉద్యోగంలో బంజారా జాతికి సమానవాటా ఇవ్వడంతో పాటు బంజారా ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్,కాశీనాథ్ మహారాజ్,హాతీరాం మహారాజ్ ఆశయ సాధన కోసం అనునిత్యం అంకితభావంతో పని చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టీజీయుఎస్ జిల్లా అధ్యక్షులు తిమ్యా నాయక్, బంజారా జాతి ముద్దు బిడ్డలు లాల్యానాయక్, రాజు నాయక్,ప్రకాష్ నాయక్, చందర్ నాయక్ మరియు చిరంజీవి శశిధర్ నాయక్ పాల్గొన్నారు.

# కళ్యాణం కమనీయం..!

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇంట పెళ్లి సందడి హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ రాజేందర్ నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, టిడిపి పోలిట్ బ్యూరో బక్కని నరసింహులుషాద్ నగర్ నలుమూలల నుండి హాజరైన నాయకులు, కార్యకర్తలు, మీడియా ప్రతినిధులు ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ బామ్మర్ది నరసింహులు కుమార్తె సౌమ్య వివాహం కన్నుల పండుగగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలో నియోజకవర్గంలోని నలుమూలల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు ఇతర పార్టీల నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంలో, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహచర ఎమ్మెల్యేలు, ఇతర పార్టీ నాయకులకు, ఇతర అతిథులకు ఎమ్మెల్యే శంకర్ స్వయంగా ఆప్యాయంగా భోజనాలు వడ్డించారు.వివాహ వేడుకలో పాల్గొన్న ముఖ్య వ్యక్తులలో స్థానిక మున్సిపల్ చైర్మన్ కె నరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మాది జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, సయ్యద్ సాదిక్, సీనియర్ జర్నలిస్టులు కెపి, వేణుగోపాల్, రాఘవేందర్ గౌడ్, అరుణ్ కుమార్, రమణ గౌడ్, దారా యాదయ్య, రాజశేఖర్ గౌడ్, దిశా ఆర్ కె, ధర్మపాల్ సింగ్, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, బాలరాజు గౌడ్, రఘు, శ్రీకాంత్ రెడ్డి, కట్ట వెంకటేష్ గౌడ్, టీఎన్జీవో అధ్యక్షులు వెంకటరెడ్డి, మధురాపురం ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డి, యువ నాయకులు జంగారి రవి, మున్సిపల్ కమిషనర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది::రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు.

డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి. ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది):





సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార?ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు,గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్ధరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు,ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు,ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మెదక్ జిల్లా నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ సి.పి.ఓ. బద్రీనాథ్, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# కోర్టులో ఇ-సేవా కేంద్రం డిజిటల్ సేవలు ప్రారంభించిన జడ్జి దుర్గం గణేష్ .

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



కక్షిదారులకు డిజిటల్ రూపంలో సేవలు అందించేందుకు ఇ-సేవా కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. సుల్తానాబాద్ కోర్టులో ఏర్పాటుచేసిన ఇ-సేవా కేంద్రాన్ని ఆదివారం జడ్జి గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే తెలంగాణలో నేడు వర్చువల్ విధానం ద్వారా 65 కోర్టులో ఇ- సేవా కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. కేసు స్థితిగతులు, తదుపరి విచారణ తేదీ, సంబంధిత విచారణలు స్వీకరించడం, సర్టిఫైడ్ కాపీల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడం, ట్రాఫిక్ చలాన్లు జరిమానాలు ఆన్లైన్లో చెల్లించడం, ఇ-ములఖాత్ అపాయింట్మెంట్ ద్వారా జైల్లో ఉన్న బంధువులను కలవడానికి సహాయపడడం లాంటి పలు సేవలను ఇ- సేవా కేంద్రం ద్వారా కక్షిదారులకు డిజిటల్ రూపంలో సేవలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపి దూడం ఆంజనేయులు, ఎస్ఐ శ్రవణ్ కుమార్, న్యాయవాదులు మాదూరి ఆంజనేయులు, అకారపు సరోత్తం రెడ్డి, వోడ్నాల రవీందర్, బోయిని భూమయ్య, పెగడ శ్యాంసుందర్, సామల రాజేంద్రప్రసాద్, మల్యాల కరుణాకర్, రుద్రారపు నర్సయ్య, వడ్లకొండ రవికిరణ్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# చారిత్రాత్మకమైన తీర్పునిచ్చిన మహారాష్ట్ర ఓటర్లు. సురేష్ రెడ్డి..

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

కాంగ్రెస్ పార్టీ ఉచితాలు, అబద్దాల ప్రచారాన్ని మహారాష్ట్ర ప్రజలు తిరస్కరించి ఖచ్చితమైన గుణపాఠం చెప్పారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టెముక్కుల సురేష్ రెడ్డి అన్నారు. మహారాష్ట్రతో పాటు దేశవ్యాప్తంగా జరిగిన ఉప ఎన్నికల్లో బిజెపి-ఎన్డిఏ విజయదుందుభి మోగించిన సందర్భంగా ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ రెడ్డి మాట్లాడారు. ఆర్నెళ్ళ క్రితం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్-యుపిఏ మిత్రపక్షాల పట్ల దేశ ప్రజలు కొంత సానుభూతుని చూపారని, కానీ, అతికొద్ది సమయంలోనే కాంగ్రెస్ పార్టీ కుటిలనీతిని అర్థం చేసుకున్న ప్రజలు ఆ పార్టీని బొందపెట్టడం జరిగిందన్నారు. మిత్రపక్షాలను ముంచిన కాంగ్రెస్.కాంగ్రెస్ పార్టీ మునిగిపోయిన నావగా అభివర్ణించిన సురేష్ రెడ్డి ఆ పార్టీని నమ్ముకున్న మిత్రపక్షాలను సైతం ముంచుతున్నదని ఎద్దేవ చేశారు. కాంగ్రెసును నమ్ముకున్న పాపానికి రాజకీయ కురువృద్ధుడు ఎన్సిపి నేత శరద్ పవార్, ఉద్ధవ్ శివసేన పార్టీ నిండా మునిగిందని తెలిపారు. కాంగ్రెసును నమ్ముకున్న ఏ పార్టీ మనుగడ సాధించిన ధాఖలాలు లేవన్నారు. తెలంగాణాలో వ్యూహాత్మకంగా.రానున్న రోజులన్నీ భారతీయ జనతా పార్టీవేనని స్పష్టం చేసిన సురేష్ రెడ్డి, తెలంగాణాలో అధికారంలో రావడం కోసం వ్యూహాత్మకంగా అడుగులువేస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్నచిన్న సమస్యలు ఉన్నప్పటికీ అధిగమిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీ పట్ల ప్రజల్లో సంపూర్ణమైన నమ్మకం ఏర్పడిందని, దానిని బాసటగా చేసుకొని తెలంగాణాలో కమలం జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధిని మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం.తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలు, రైతులు, విద్యార్థులు, అన్ని వర్గాల నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, ఇచ్చిన హామీలను మరిచి, నిలదీసిన ప్రజలను బెదిరింపులకు గురిచేయడం, దాడులకు పాల్పడటం చేస్తున్నారని తెలిపారు. పెద్దపల్లిలో సైతం ప్రజాప్రతినిధులు అదే పంథాను కొనసాగించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు నిస్వార్థ సేవలను అందిస్తామని సురేష్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు వేల్పుల రాజన్న పటేల్,దేవిడి రజినీకర్ రెడ్డి తదితర్లులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్





ప్రతి ఒక్కరి జీవితంలొ స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ప్రతి ఒక్కరి జీవితంలొ స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో గుంజేడు దేవాలయ అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హొదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. 1996 -98 ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పండుగగా మారింది.26 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు, ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు, ఉద్యోగాల్లో కొందరు, సహధర్మచరినిలుగా కొందరు, వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి. ఈ కార్యక్రమం లో ఎస్ కె నజీర్ కాజీ పురం అబ్దుల్ కురేష్ ఎస్ కే గాలి బాషా బాలసాని కొండ నెలకుర్తి వెంకటేశ్వర్లు ఎర్రుపాలెం ఈనాడు రిపోర్టర్ ఆర్కే ఎండ్లూరి రాజు అప్పటి ప్రిన్సిపాల్ ఎస్ ప్రకాష్ బొటని సూర్యనారాయణ జువాలజీ రఘురామారెడ్డి హిందీ రఘురామారావు కాలేజీ ఫౌండర్ వనమా వెంకటేశ్వరరావు సూరి పిటి సార్ రాధాకృష్ణ కోట వెంకటేశ్వర్లు మ్యాథ్స్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పద్మశాలిల కార్తీకమాస వనభోజనం మహోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



వరంగల్ ఉమ్మడి జిల్లా, పట్టణ పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఖిలావరంగల్ ఉత్తరకోట మైదానంలో ఏర్పాటుచేసిన పద్మశాలీల కార్తీకమాస వనభోజన మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారితో పాటు గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి గుండు సుధారాణి ప్రభాకర్ గార్లతో పాటు 42వ డివిజన్ కార్పొరేటర్ “గుండు చందన పూర్ణచందర్” పాల్గొనీ శ్రీ భక్త మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని, వనభోజనాలను స్వీకరించినారు.

## ప్రియాంక గాంధీ గెలుపు సంబరాలు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



టిపిసిసి మీడియా అండ్ కమ్యూనికేషన్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ కనుబుద్ది దేవా ఆధ్వర్యంలో వయనాడ్ లో ప్రియాంక గాంధీ గెలిచిన సందర్భంగా దుమ్ముగూడెం మండలం కే లక్ష్మీపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కనుబుద్ది దేవా మాట్లాడుతూ వయనాడ్ లోకసభ స్థానం నుంచి ఎంపీగా పోటీ చేసిన ప్రియాంక గాంధీ నాలుగు లక్షల పైచిలుకు మెజారిటీతో గెలవడం సంతోషకరమని, నయ ఇందిరమ్మ గా ప్రియా గాంధీ కాంగ్రెస్ పార్టీ కి సేవలు అందిస్తున్నారు అని, భవిష్యత్ లో మరెన్నో పదవులు స్వీకరించి ఉన్నంత శిఖరాలకు చేరుకోవాలని కొనిఆడారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సరియం వీర్రాజు, కనుబుద్ది శ్రీనివాసరావు,ఉబ్బ మల్లేష్,కొంపెల్లి మహేష్, దాసుపెల్లి ఉపేంద్ర, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## - మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి...!!

- ఆపదలో ఆదుకున్న దయన్న
- తనపేరుకు తగట్టు గానే తన దయ హృదయాన్ని మరో సారి చాటుకున్న దయన్న



ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు గారు మహబూబాద్ జిల్లాకు వెళ్తున్న సందర్భంలో తొర్రూర్, పెద్దవంగర మార్గమధ్యలో పాలకుర్తి మండలం చెన్నూర్ గ్రామ శివారు లావుడ్యా తండా వాస్తవ్యులు లావుడ్యా ఇస్తారు గారి చిన్న కూతురు మార్గమధ్యం లో ఫిట్స్.వచ్చి రోడ్డు పై పడిపోగా అది గమనించిన మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు తన వాహనాన్ని ఆపి వారికి సపర్యలు చేసి అంబులెన్స్ కి ఫోన్ చేసి వారిని ఆదుకున్నారు.

## తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలి



సంగిశెట్టి క్రిస్టఫర్ భువనగిరి నవంబర్ 24 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక త్యాగాలతోటి బలిదానాలతోటి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినప్పటికీ నేటి వరకు ఉద్యమకారులను గుర్తించకపోవడం దురదృష్టకరమని మలిదశ ఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ ఆరోపించారు ఆయన మాట్లాడుతూ ఝార?ండ్ ప్రభుత్వం అక్కడి ఉద్యమకారులను గుర్తించి గౌరవిస్తూ నెల నెల గౌరవేతనము ఇస్తూ అనేక రాయితీలు కలిపిస్తూ ఉద్యమకారులను హక్కున. చేర్చుకుంటున్నదని ఆయన అన్నారు. మరి మన ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులను వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సమరయోధులుగా గుర్తించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఆయన అన్నారు ఇప్పటికి అనేకమంది ఉద్యమకారులు చనిపోయారని మరి కొంతమంది రోడ్డున పడ్డారని వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రభుత్వం మరో చరిత్ర తిరగరాయాలని క్రిస్టఫర్ అన్నారు.

## ప్రజల విశ్వాసం కోల్పోయిన టిఆర్ఎస్ పార్టీకి ధర్నా చేసే నైతిక హక్కు లేదు

టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్
ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ప్రజల విశ్వాసం కోల్పోయిన టిఆర్ఎస్ పార్టీకి ధర్నాలు చేసే నైతిక హక్కు లేదని టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ విమర్శించారు గత 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు లేని ప్రేమ గిరిజనులపై ఇప్పుడు ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు లగచర్ల మంటను మానుకోటకు విస్తరించాలన్న మీ దురాలోచన ప్రయత్నాన్ని చైతన్యవంతులైన మహబూబాబాద్ ప్రజలు తిప్పి కొట్టాలన్నారు 10 సంవత్సరాల మీ పాలనలో ప్రశ్నించిన వారిని బెదిరించి జైల్లో పెట్టిన మీరు ధర్నాలు,రాస్తారోకో లు అంటూ ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు ప్రజల విశ్వాసం కోల్పోయిన మీరు కోర్టు అనుమతితో ఎన్ని ధర్నాలు చేసిన దండగే అని వెంకట రమేష్ గౌడ్ పేర్కొన్నారు.

## కార్తీకమాస ఆదివారం సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కార్తీక మాసం ఆదివారం సందర్భంగా గొంపెల్లి ముత్యాలమ్మ సన్నిధిలో దాతల సహాయ సహకారాలతో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు గా 600 మందిమంది భక్తులు ఈ మహా అన్నదానానికి వచ్చి విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు.శ్రీరామ్ మూర్తి. గూడ పాటి గోపాలస్వామి. రవీంద్రనాథ్ ముల్లంగి. తంగళ్ళపల్లి వెంకట నాగ చారి.పుప్పాల సుజాత.కొర్రా వెంకన్న.కొర్రా నిర్మల.కొర్రా శ్రీనివాసరావు.కొర్రా విజయ. మహిళలు.తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామం వీకర్ సెక్షన్ హనుమాన్ కాలనీ వాసులు కొన్ని సంవత్సరాలుగా రోడ్డు వసతి లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నామని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన హన్మంత్ రెడ్డి అధికారులుతో మాట్లాడి వీలైనంత తొందరగా రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ జాయింట్ సెక్రటరీ పోలీస్ జీవెందర్ రెడ్డి,మాజీ పాక్స్ అధ్యక్షులు బెంబడి మల్ల రెడ్డి,మాజీ కౌన్సిలర్ సురేష్ బాబు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక వనభోజనాలు ఐక్యతకు ప్రతీక: ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ 128 - చింతల్ డివిజన్ హెచ్ఎంటీ కాలనీలో ముదిరాజ్ సంఘం నిర్వహించిన కార్తీక వనభోజన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, ఈ వనభోజనాలకు ప్రత్యేకంగా తన సమయాన్ని,కేటాయించారు.ఎమ్మెల్యే వివేకానంద్ ప్రసంగం:”కార్తీక వనభోజనాలు మన సంప్రదాయానికి నిదర్శనం. ఇవి మనలో సామాజిక స్పృహను పెంపొందించడమే కాకుండా, ఐక్యతను, స్నేహభావాన్ని కూడా పెంపొందిస్తాయి. ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి మార్గదర్శకంగా ఉంటాయి,” అని ఎమ్మెల్యే చెప్పారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:ఎస్. శంకర్,ముదిరాజ్,గరిశే. శేఖర్,ముదిరాజ్,కుమార్,రామకృష్ణ,వెంకటేష్,ముదిరాజ్,ఉదయ్,వేణు,బాల్రాజ్,యాదగిరి,మన్నయ్య,ఉమేష్,పద్మ,కృష్ణవేణి,నల్ల వేణు,పెంటయ్య ముదిరాజ్,ఇతర ముదిరాజ్ సంఘ సభ్యులు, కుటుంబ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వనభోజనాలు స్నేహభావాన్ని మరింత బలపరచడంతో పాటు, భవిష్యత్తు తరాలకు మన సంప్రదాయాల గొప్పతనాన్ని చాటేలా ఉన్నాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ముదిరాజ్ సంఘ సభ్యులకు ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్, ప్రత్యేక అభినందనలు తెలిపారు.




## ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పై అవగాహన కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి నీరుకుల్ల, గట్టేపల్లి గ్రామాలలో తెలంగాణ సంస్కృతిక సారధి కళాబృందం ఆరుగ్యారంటీలు,ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల తమ ఆటపాటలతో అవగాహన కల్పించారు . ఈనెల 19 తారీకు నుండి 7 తారీఖు వరకు విజయోత్సవ కళాయాత్ర జిల్లావ్యాప్తంగా కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల మల్లేష్ గౌడ్,గుండ్ల స్నేహలత,బుర్ర శంకర్ గౌడ్, సలేంద్ర రాజన్న,ఢిల్లీ వెంకటస్వామి, నారగోని సరిత,కన్నూరి రేణుక, సాయిల శ్రీనివాస్,జక్కుల సప్న, శ్రీవల్లి కళాకారులు,తదితరులు పాల్గొన్నారు.

## కుల సంఘాల వనభోజనాలలో కూన శ్రీశైలం గౌడ్..

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆదివారం పలు కుల సంఘాలు ఏర్పాటు చేసిన కార్తీక మాసం వన మహోత్సవ కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు. శెట్టి బలిజ సంక్షేమ సంఘం, శ్రీకృష్ణదేవరాయ కాపు సంక్షేమ సంఘం, తెలంగాణ రాష్ట్ర బట్రాజుల సంఘం, కాపు సేవా సమితి, కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం, భాగ్యనగర్ కొప్పుల వెలమ సంఘం వారు వేరు వేరుగా ఏర్పాటు చేసిన కార్తీక వనబోజన కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని పలుకుల సంఘాలు ఏర్పాటు చేసిన వనభోజన ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కులసంక్షేమ సంఘాల తోనే సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టిన కుల గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొంటున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలు కుల సంక్షేమ సంఘాల, కుల సంఘాల నాయకులు పెద్దలు కుల సంఘాల కుటుంబ సభ్యులు మహిళలు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ అధికారుల నిర్లక్ష్య వైఖరి

హాస్పిటల్ వార్డు పక్కనే ఇంజక్షన్ బాటిల్స్ నీడిల్స్ పడవేసిన వైనం
ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ఈ ఘటన పై విముక్త చిరుతల కక్షి పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కన్నాల రవికుమార్ మాట్లాడుతూ మెడికల్ బయో వేస్టేజ్ కు తరలించకుండా హాస్పటల్ ఆవరణలో పడవేయడంతో ఆందోళనలో రోగులు భయభ్రాంతులకు గురవుతున్నారు కొన్ని వందల మంది వచ్చే రోగులు శ్రద్ధ వహించి పరిశుభ్రంగా ఉంచే విధంగా ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి బయో వేస్టేజ్ కు తరలించాలని కోరారు.

## మహారాష్ట్రలో భారతీయ జనతా పార్టీ విజయ డంక మోగించడంతో ఈరోజు శంభునిపేట చౌరస్తాలో శేర్ల అనిల్ గారి ఆధ్వర్యంలో మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి ప్రదీప్ రావు గారు.

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



ఈ కార్యక్రమంలో ప్రదీప్ రావు గారు మాట్లాడుతూ భారతదేశం మొత్తం మోదీ గారి పాలనపై ఉన్న నమ్మకాన్ని మహారాష్ట్ర మరిఒకసారి నిరూపించింది. మహారాష్ట్రలోని భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్తకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాయకులు కర్నే రవీందర్, మాదాసు రాజు,మోహనా చారి, వాసుదేవ్, నాగరాజు, బిక్షపతి, రాజు,గోపి, భాస్కర్ మరియు తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు స్థానికులు మహిళలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తున్న..

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యం......నియోజకవర్గంలో సుమారు 18కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ప్రొసీడింగ్ కాపీలు అందజేసిన ఎమ్మెల్యే కడియం.....ప్రతిపక్ష నాయకులు దివాలకోరు రాజకీయాలు చేస్తున్నారు.....నాయకులు అధికారాన్ని పోగొట్టుకొని అక్కసుతో మాట్లాడుతున్నారు....ప్రతిపక్షాలు పగటి కలలు కంటున్నాయి....ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.....ప్రతిపక్షాలు అభివృద్ధిలో భాగస్వాములు కావాలి.....స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ప్రజా గొంతుక న్యూస్ /వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



స్టేషన్ నియోజకవర్గ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలో %ప్రీణజూ, ాణఖీ, వీచీ=జు+ూ, ఖఖణూా, +ఔవీజ% ద్వారా సుమారు 18కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సమబంధించిన ప్రొసీడింగ్ కాపీలను ఆయా గ్రామాల స్థానిక నాయకులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మాట్లాడుతూ.....స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో %ాణఖీ% మరియు %జు+ూ% ద్వారా సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్లు, పాఠశాల భవనాలు, గ్రామ పంచాయితీ భవనాలు అలాగే లో ఓల్టేజ్ మరియు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ఉండడానికి విద్యుత్ శాఖ ద్వారా సబ్ స్టేషన్ల నిర్మాణానికి సుమారు 18కోట్ల రూపాయల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రొసీడింగ్ కాపీలను ఆయా గ్రామాల స్థానిక నాయకులకు అందజేసినట్లు తెలిపారు. గతంలో మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో లో ఓల్టేజ్ సమస్యను పరిష్కరించడాని 6కోట్ల రూపాయలతో 132/33%ఖు౦% సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టనట్లు తెలిపారు. దింతో నియోజకవర్గంలో చాల వరకు లో ఓల్టేజ్ సమస్య తగ్గిందని అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో లో ఓల్టేజ్ సమస్య ఉన్న ప్రాంతాలను గుర్తించి నాలుగు 33/11%ఖు౦% సబ్ స్టేషన్ల నిర్మాణానికి మంజూరు తీసుకువచ్చినట్లు తెలిపారు. చిల్పూర్ మండలం కొండాపూర్, జఫర్ గడ్ మండలం సాగరం, రఘునాథపల్లి మండలం పుచ్చపల్లి గ్రామాలలో 33/11%ఖు౦% సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే స్టేషన్ ఘనపూర్ కు డీఈ ఆఫీస్ మంజూరు అయిందని కానీ భవనం లేదని కావున 132/33%ఖు౦% సబ్ స్టేషన్ ఆవరణలో కోటి రూపాయలతో డీఈ కార్యాలయ భావన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. వీటికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ధర్మసాగర్ మండలం రాయగూడెంలో 33/11%ఖు౦% సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి అయిందని తెలిపారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండకుండా జనగామ జిల్లాలో 222/132%ఖు౦% సబ్ స్టేషన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. కింద కోటి రూపాయలతో

1. రఘునాథపల్లి మండల కేంద్రంలో మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10లక్షలు. 2. రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లిలో మహిళా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 5లక్షలు. 3. రఘునాథపల్లి మండలం ఇబ్రహీంపూర్ లో ఎస్సి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10లక్షలు. 4. రఘునాథపల్లి మండలం కోడూరులో కుర్మ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 3.75లక్షలు. 5. లింగాలఘనపూర్ మండలం చీటూరులో ఎస్సి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10లక్షలు. 6. రఘునాథపల్లి మండలం ఫతేషాపూర్ లో ఎస్సి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10లక్షలు. 7. జఫర్ గడ్ మండలం కొనాయిచలంలో ఎస్సి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10లక్షలు. 8. జఫర్ గడ్ మండలం రఘునాథపల్లిలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10లక్షలు, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 5లక్షలు. 9. చిల్పూర్ మండలం మల్కాపూర్ లో ఎస్సి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 16లక్షలు. 10. జఫర్ గడ్ మండల కేంద్రంలో సముద్రాల రమేష్ ఇంటి నుండి కుమారస్వామి ఇంటి వరకు సిసి రోడ్ నిర్మాణానికి 3.70లక్షలు, ఆర్ అండ్ బీ రోడ్డు నుండి సముద్రాల నర్సయ్య ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణానికి 5లక్షలు మంజూరు అయినవి. ద్వారా పెద్ద పెండ్యాల గ్రామంలో కోటి 76లక్షలతో రోడ్ వైడెనింగ్, సిసి రోడ్డు చేపట్టనున్నట్లు తెలిపారు. నుండి ఉనికిచర్ల మరియు రాంపూర్ లలో 80లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. %జు+ూ% నిధుల ద్వారా గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మొత్తం సుమారు 18కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఈ రోజు ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. హరీష్ రావు, కేటీఆర్ లు అధికారం కోల్పోయి అక్కసుతో మాట్లాడుతున్నారని విమర్శించారు. ధాన్యం కొనుగోలు జరగడం లేదు, బోనస్ అందడం లేదు అని దుష్ప్రచారం చేస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. హరీష్ రావు, కేటీఆర్ లు జనగామకు నిరూపించేందుకు సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ రైతు సంక్షేమానికి కృషి చేస్తుంటే బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు దివాలకోరు రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. హరీష్ రావు బోనస్ బోగస్ అయిందని మాట్లాడుతున్నారని బోనస్ బోగస్ కాలేదని... బోనస్ అనేది సార్థకం అయిందని, నిజం అయిందని అన్నారు. కేవలం ప్రజలను అయోమయానికి గురి చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలు వీలైతే అభివృద్ధిలో భాగస్వాములు కావాలని హితవు పలికారు. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చి ఏడాది గడవక ముందే ప్రతిపక్షాలు పగటి కలలు కంటున్నాయని ఏద్దేవా చేశారు. వయనాడ్ లో 4లక్షల పైచిలుకు మెజారిటీతో భారీ విజయం సాధించిన ప్రియాంక గాంధీ గారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రియాంక గాంధీ గారి గెలుపుతో కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేతకానీ సమస్యల వినతిపత్రని అంబేద్కర్ విగ్రహానికి అందించిన నేతకానీ సంఘ నాయకులు

ఏటూరునాగారం // ప్రజా గొంతుక // నవంబర్ (24):



ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో ఏటూరు నాగారం మండలం రొయ్యూరు గ్రామపంచాయతీ అంబేద్కర్ సెంటర్లో డాక్టర్ బీహార్ అంబేద్కర్ గారికి తెలంగాణ రాష్ట్ర నేతకాని రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కావేరి చిన్ని కృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య గారి ఆధ్వర్యంలో డాక్టర్ బీహార్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి పూలమాలవేసి నివాళులర్పించి విగ్రహానికి నేతకాని కులం సంఘసమస్యలతో కూడిన లతో కూడిన వినతి పత్రం సమర్పించడం జరిగింది ఏటూరునాగారం మండలం రొయ్యూరు గ్రామపంచాయతీ అంబేద్కర్ సెంటర్లో నేతకాని కుల సంఘం సమావేశం ఏర్పాటు చేయడం దానికి గ్రామ కమిటీ అధ్యక్షులు సోదరి రమేష్ అధ్యక్షతన వహించగా మండల అధ్యక్షులు ఆకుదారి గంగాధర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ ముఖ్య కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కావేరి చిన్నికృష్ణ సంఘం ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నేతకానిలు అట్టడుగు వర్గంలో జీవిస్తూ నిత్యం డొక్కాడని జీవితాలు గడుపుతూ ఈ ఏజెన్సీ ప్రాంతంలో అటవీ ఉత్పత్తులపై చీపురు కోపిరి తునికాకు ఇప్పపువ్వు సిల్లగింజలు ఇలా అనేకమైన అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవిస్తూ మరొకవైపు పోడు భూములు కొట్టుకొని అరకొర వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న పరిస్థితి అదే విధంగా సంఘం ప్రధాన కార్యదర్శి గోగు మల్లయ్య మాట్లాడుతూ నేతకాని ఏ కులానికి ఉప కులం కాదని మేము గోదావరికి ఇరువైపులా నీళ్లను ఆధారంగా చేసుకొని చిన్నపాటి వ్యవసాయం చేస్తూ మరో పక్క కూలి చేస్తూ జీవిస్తూ బ్రతుకులిడిస్తున్నామనీ ఆయన అన్నారు అదేవిధంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐటిడిఏ పరిధిలో నేత కానిలు ఉన్నప్పటికీ ఏమాత్రం ఉపయోగపడటం లేదని ఆయన తెలియజేయడం జరిగింది అదేవిధంగా నేతకాని కులం వారు పూర్వం నుండి తాతల ముత్తాతల తండ్రి ఇక్కడే పుట్టడం జరిగింది గిరిజనులతో పాటు మేము కూడా అదే పని చేసుకుంటూ ఇక్కడే పుట్టి పెరిగాముగా కనుక మాకు ఐటీడీఏ ఆఫీసు నుండి నేతకాని కులం వారికి ఐదు శాతం విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడుసంఘం రాష్ట్ర నాయకులు కావేరి అర్జున్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండగూర్ల పోషయ్యా ఈ సభను ఉద్దేశించి మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీలో నేతకాని కులానికి డైరెక్టర్ నామనేటి పదవులు అదేవిధంగా శ్రీ సమ్మక్క సారక్క మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లుగా ఆ అవిధంగా ఏటూరునాగారం ఆత్మ చైర్మన్ నేతకాని కులమునకు ఇవ్వాలని నేతకాని సంఘ సమావేశంలో తీర్మానించి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది అలాగే గిరిజన అభివృద్ధి సంస్థ నుండి నేతకాని కులం వారికి సబ్సిడీ పైన రుణాలు ఇవ్వాలని ట్రైకార్ లోన్లు కూడా నేతకాని కులానికి ఐదు శాతం కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సమావేశాన్ని ఉద్దేశించి సోదారి సమ్మయ్య మాజి సర్పంచ్ దొంగిరి మధుబాబు జిల్లా సంఘ నాయకులు మాట్లాడుతూ నేతకాని కులం ఏబిసిడి వర్గీకరణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలుపరచినట్లయితే మా ప్రధానమైన డిమాండ్లు ఏ బి సి డి నేతకాని కులాన్ని ఏ కేటగిరిలో చేర్చి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాం నేతకాని కులం వారు సమస్యల సాధనకు ముందుకు రావాలలని కోరారుఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దిగొండా నరసింహారావు మావూరి వెంకటయ్య జిల్లా నాయకులు రాష్ట్ర సంఘం మీడియా ఇన్చార్జి సునార్కాని శ్యామ్ సంఘం నాయకులు సాంస్కృతిక సారధి జారి మూగన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం సంపత్ రాష్ట్ర నాయకులు గాంధర్ల వెంకటేశ్వర్లు కొండ గొర్ల తిరుపతి జిల్లా సంఘం నాయకులు సోదరి రామయ్య జిల్లా సంఘం నాయకులు సోదరి మల్లయ్య జిల్లా నాయకులు సోదరి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు గజ్జల శంకర్ జిల్లా నాయకులు కొండ గొర్ల దుర్గారావు యూత్ మండల నాయకులు సోదరీ సమ్మయ్య యూత్ మండల నాయకులు దుర్గం లక్ష్మయ్య మండల నాయకులు మండల నాయకులు దుర్గం రాజేష్ మండల యూత్ నాయకులు చిన్న సమ్మయ్య యూత్ మండల నాయకులు గజ్జల వెంకటేష్ యూత్ మండల నాయకులు దుర్గం సమ్మయ్య గ్రామ కమిటీ నాయకులు బెదిక వెంకటేష్ యూత్ మండల నాయకులు ఆకుదారి కుమార్ యూత్ నాయకులు గ్రామ కమిటీ సభ్యులు డోంగ్రి రాజేష్ యూత్ మండల నాయకులు ఓంకార్ రామయ్య గ్రామ కమిటీ సభ్యులు సుందిళ్ల కొండలు మండల సీనియర్ నాయకులు కొండ గొర్ల గట్టయ్య గ్రామ కమిటీ నాయకులు ఆకుదారి మల్లయ్య గ్రామ కమిటీ నాయకులు ఆకుదారి ప్రకాష్ మండల నాయకులు దొంగిలి చిన్న మల్లయ్య గ్రామ కమిటీ సభ్యులు తదితరులు ఈ సభలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలి

పది వేలు రూపాయలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవ అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పది వేలు రూపాయలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు సావిత్రిబాయి పూలే జాతీయ విశిష్ట సేవ అవార్డు గ్రహీత పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి విలేకరులతో మాట్లాడారు. పాత వెంచర్ల ప్లాట్ల రిజిస్ట్రేషన్ కొరకు ఎదురుచూస్తున్న ప్రజలు ప్రభుత్వం పది వేల రూపాయలు మీ సేవ ద్వారా ఎల్ఆర్ఎస్ కొరకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి కట్టించుకొన్న ప్రభుత్వం నేటికీ దానిపై స్పష్టత ఇవ్వలేదన్నారు. పట్టా పాస్ బుక్ పై ఒక ఎకరం లోపు ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేసే విధంగా ప్రభుత్వం నూతన జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. పేదలు వారి కుటుంబ అవసరాల నిమిత్తం,కూతుళ్ళ పెళ్లిళ్ల కోసం ఒక్కొక్క రూపాయి వెనకేసుకొని చిన్నపాటి భూములను కొనుగోలు చేశారన్నారు.అట్టి భూములపై కూడా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసేందుకు వెనకాడితే పేదలు మరింత ఆర్థిక కూబిలోకి వెళ్లే ఆస్కారం ఉందన్నారు. ఒక ఎకరం పైబడిన భూములపై నాలా కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పారు. భూముల కొనుగోలుపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి నేడు దీన స్థితికి దిగజారారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయేతర భూమిని తమ అవసరాల కోసం గ్రామపంచాయతీ పట్టా పాస్ బుక్ నుండి లేఔట్లలో జిపిఏ చేసుకున్న వెంచర్ ఫ్లాట్లకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఆపింది అలా ఆపడం వల్ల సామాన్య ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అవి రిజిస్ట్రేషన్ అయ్యేటట్టు ప్రభుత్వ మార్గదర్శకాలు విడుదల చేయాలి. దానిని కూడా పునరాలోచించి యజమనూలు తమకి అవసరం ఉన్నంత వరకే అమ్ముకునే వెసలుబాటు గతంలో ఉన్నట్లే కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు అని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. ప్రభుత్వం వీటిపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే కొందరు ఆత్మహత్య చేసుకునే పరిస్థితుల్లో కూడా ఉన్నారని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. లేనిచో గతంలోమీ సేవలో ఎల్ఆర్ఎస్ కొరకు కట్టిన ఫీజుపై ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసే విధంగా జిఓ జారీ చేయాలని కోరారు. సూర్యాపేట జిల్లాలో 14వ వార్డు లొ కృష్ణ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితమే 8 గుంటల స్థలం రిజిస్ట్రేషన్ ఆఫీస్ కోసం ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. కావున నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించి నూతన భవన నిర్మాణం నిర్మించాలని ఆయన అన్నారు. ధరణి వెబ్సైట్లో పాత డిజిటల్ ను యాప్ తీసేసారు.అలా తీయడం వల్ల రైతులకు పేర్లు ఆన్లైన్లో రావట్లేదు వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. పది వేల రూపాయలు కట్టిన ఎల్ ఆర్ ఎస్ ను పరిష్కరించాలి అన్నారు. వెంచర్ల ప్లాట్లను నాలా కన్వెన్షన్ కింద రిజిస్ట్రేషన్ అయ్యేటట్టు దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పునరాలోచించి మరో నూతన జీఓని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మండాది గోవర్ధన్ వెంకన్న ఆకుల మారయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి అయిత గాని మల్లయ్య గౌడ్, పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి అంజయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి పట్టేటి కిరణ్ రాపర్తి జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలి

మాల మహానాడు మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ మహేశ్వరం కృష్ణయ్య

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



డిసెంబర్ 1 న హైదరాబాదులో పెరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాల మహానాడు మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ మహేశ్వరం కిష్టయ్య పిలుపునిచ్చారు ఆదివారం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం, కైతాపురం ధర్మాజీగూడెం గ్రామాలలో సింహ గర్జన విజయవంతం కోసం ప్రచారం నిర్వహించారు. వాల్ పోస్టర్లు కరపత్రాలు ఆవిష్కరించారు ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ డిసెంబర్ 1న హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్స్ లో జరిగే మాలల సింహగర్జనకు మాలలు లక్షలాదిగా తరలిరావాలన్నారు , మాలలంతా ఐక్యతగా, సంఘటితమై కలిసికట్టుగా ఎస్సీ వర్గీకరణ కు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కోరారు. ఎస్సీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ శాతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. అవకాశవాద రాజకీయాల కోసం బిజెపి ఎస్సీలను విభజించిందని దు య్యబట్టారు.. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాలలకు తీవ్ర అన్యాయం చేసే దిశగా నిర్ణయాలు తీసుకోవడం చాలా బాధాకరమైన విషయమన్నారు. డిసెంబర్ 1న హైదరాబాదులో నిర్వహించే సింహగర్జనకు స్వచ్ఛందంగా మాల ఉద్యోగస్తులు,మాల కులస్తులందరూ లక్షలాదిగా తరలివచ్చి మాలల సత్తా చాటాలని కోరారు . రాష్ట్రంలో మన మాల సామాజిక వర్గం అసలు లేరనే ఒక అబద్ధపు ప్రచారాన్ని ఒక సామాజిక వర్గం పనికొట్టుకొని ప్రచారం నిర్వహిస్తున్నది అలాంటి వాటికి చెంపపెట్టుగా మన సింహగర్జన బహిరంగ సభ విజయవంతనికి ప్రతి ఒక్కరూ సహకరించి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల లింగస్వామి, స్థానిక నాయకులు యనమల నాగరాజు, తగరం వెంకటేశం, మంత్రి యాదయ్య, వల్లబోతు భాస్కర్, బొంతల రవీందర్, సంగం నర్సింగరావు, వల్లబోతు లక్ష్మయ్య, దౌడీ యాదయ్య, బొంతల యువరాజ్, దౌడీ యాదయ్య, వల్లబోతు సురేష్, సంగం చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి కార్తిక వనభోజన మహోత్సవంలో పాల్గొన్న అటవీ పర్యావరణ,దేవదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



వరంగల్ జిల్లా ఖిలావరంగల్ లోని చింతల్ గ్రౌండ్ లో జరిగిన పద్మశాలి కార్తీక వనభోజన మహోత్సవానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ గారికి వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.కార్యక్రమ నిర్వాహకులు, ప్రజలు మంత్రిని సాదరంగా ఆహ్వానించారు.ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం మంత్రి సురేఖ గారిని నిర్వాహకులు శాలువాతో సన్మానించి,జ్ఞాపికను అందించారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ,పూర్వీకులు మన ప్రయోజనాలను కోరి అనేక ఆచారాలను, సంప్రదాయాలను ఏర్పరిచారని,సామూహిక జీవన విధానాన్ని అలవాటు చేసే వన భోజన కార్యక్రమం అలాంటిదేనని అన్నారు.వన భోజనాలకు వచ్చిన వారికి పేరుపేరునా మంత్రి సురేఖ శుభాకాంక్షలు తెలిపారు.ఆ రోజుల్లో ప్రజలు ఆధ్యాత్మిక,సామాజిక ప్రయోజనాలను ఆశించి వన భోజనాలు జరుపుకునేవారని అన్నారు.కానీ కాల క్రమంలో కులాల వారీగా వన భోజనాలు జరుపుకునే ఆచారం వచ్చిందని తెలిపారు.ఒకరి కోసం అందరూ,అందరి కోసం ఒకరూ సహకరించుకుంటూ పోతే ప్రజల మధ్య సహృద్భావ సంబంధాలు పెంపొంది వసుదైక కుటుంబంగా వర్ధిల్లుతాతమనీ,సత్సంబంధాలు పెరిగి ఉన్నతంగా ఎదగడానికి తోడ్పడుతుందని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.వన భోజనాలతో ప్రజల మధ్య సాన్నిహిత్యం పెరిగి,వైవాహిక సంబంధాలతో కుటుంబ బంధాలు మరింత బలపడతాయని మంత్రి అన్నారు.వన భోజనాల తర్వాత కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించుకోవడం అభినందనీయమని మంత్రి సురేఖ పేర్కొన్నారు.భిన్నత్వంలో ఏకత్వం మన దేశ ప్రత్యేకత అని,విభజనలు లేకుండా పద్మశాలీలు అంతా ఐక్యంగా కొనసాగాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు.గతంలో తాను పద్మశాలీల హక్కుల సాధనకు,పద్మశాలీ సంఘాలకు కావాల్సిన సౌకర్యాల కల్పనకు పోరాటం పనిచేశానని,ఇదే ఒరవడిని కొనసాగిస్తున్నాని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.పద్మశాలి ఆడబిడ్డగా అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తనన ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన నిర్వాహకులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# కార్తిక వనసమారాధన మన సాంప్రదాయం..

వన భోజనాలు.. వృక్షజాతి సంరక్షణ సందేశాలు.. ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



కార్తీక వన భోజనాలు ఆధ్యాత్మిక చింతనతో పాటు వన సంరక్షణ సందేశాన్నిమానవాళికి చాటిచెబుతాయని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గం ఆత్మకూర్ ఎస్ మండలం నెమ్మికల్‌లో సంతోషి మాతా రూపాదేవి ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన మహోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్వోత్తమ్ రెడ్డి, వేణారెడ్డి శివ లింగాలతో మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. శివలింగాలకు భక్తులు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశసంస్కృతి, సంప్రదాయాలను, హైందవ ధర్మ మార్గాన్ని అనుసరించి అనాదిగా వస్తున్న ఎన్నో పర్వదినాలను మనం పాటిస్తూ వస్తున్నామన్నారు. ఇందులో భాగమే కార్తీక మాసంలో జరుపుకునే వన సమారాధన కార్యక్రమం అన్నారు. భారతీయ ఆయుర్వేదంలో వృక్ష జాతికి ఉన్న ప్రాముఖ్యత అందరికీ తెలిసిన విషయమేనన్నారు. అందుకే మంచు కురిసే సమయంలో ఉసిరి చెట్టు కింద విష్ణువును పూజించి, వండిన ఆహారాన్ని ఆ చెట్టు కిందే ఆరగిస్తే కార్తీక మాసంలో గొప్ప పుణ్యఫలం దక్కుతుందని కార్తీక పురాణం చెబుతోందన్నారు. వనభోజనాల మధుర స్మృతులు జీవితాంతం గుర్తుండిపోతాయన్నారు.మానవ మనుగడకు వనాలు చేసే మేలు అంతా ఇంతా కాదన్నారు. భవిష్యత్ తరాలకు కూడా మేలు చేకూర్చే వృక్షజాతిని సంరక్షించాలనే నిగూఢ సందేశాన్ని వన సమారాధన అందిస్తోందన్నారు.కేవలం భోజనాలకే పరిమితం కాకుండా ఆటలు,పాటలు కబుర్లకు ఇది చక్కటి వేదిక అన్నారు. పిల్లలు, పెద్దలలో ఉన్న సృజనాత్మకతను తట్టిలేపే క్రీడలు,నృత్యాలు,సంగీత కచేరీలు నిర్వహించడానికి మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, సంతోషిమాత దేవస్థాన కమిటీ బ్రాహ్మణపల్లి మురళీధర్, రాజు, బచ్చు పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మద్యం మాఫియా

ఎం గిరి. న్యూ డెమోక్రసీ నేత. ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్



బోనకల్ మండల కేంద్రంలో ఉన్న మద్యం దుకాణాలలోఎమ్మార్పీ రేట్లు కంటే అధిక ధరలకు మద్యం అమ్మకాలు సాగిస్తూ పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడుతున్న సిండికేట్ ముఠా.. మండల కేంద్రంలో నడుస్తున్న మూడు మద్యం దుకాణాలలో(వైన్స్) ప్రతి బాటిల్ పై 20 రూపాయలు అదనంగా గుంజుతున్నారని రిటైల్ హోల్ సేల్ కౌంటర్లు పెట్టి అధిక ధరలకు మద్యం విక్రయాలు సాగిస్తూ పేద మధ్యతరగతి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న బినామీ లిక్కర్ మాఫియా పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. మండలంలో పరిధిలో ఉన్న గ్రామాల్లో తిరిగి పరిశీలన చేయగా విచ్చలవిడిగా పగలు రాత్రి అనే తేడా లేకుండా మండలంలో 263బెల్ట్ షాపులు నడుస్తున్నాయి ఇంత స్థాయిలో అక్రమాలు దోపిడి జరుగుతుంటే ఎక్సైజ్ శాఖ క్రింద అధికారులు కానీ పై అధికారులు కానీ కన్నెత్తి చూడకపోవడం దారుణమైన విషయంగా భావిస్తున్నాం ఈ బెల్టుషాపుల వల్ల నిత్యం గ్రామాల్లో ఘర్షణలు జరుగుతున్నాయి, ముఖ్యంగా మండల కేంద్రంలో ఉన్న మూడు వైన్స్ లో సిట్టింగ్లు పెట్టి మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు దానివల్ల నిత్యం గొడవలు ఘర్షణలు జరుగుతున్నాయి దాని మూలంగా ఒక హత్య జరిగింది లక్ష్మి వైన్స్ దగ్గర దసరా పండుగ రోజు కూడా రెండు గ్రామాలకు చెందిన యువకులకు మధ్య ఘర్షణ జరిగింది, జరగరానిది ఏదైనా జరిగితే సిండికేట్ వ్యాపారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం తక్షణమే వాటిని అరికట్టే విధంగా ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం ఈ బినామీ సిండికేట్ ముఠా నాలుగైదు గ్రామాలకు కలిపి సెంటర్ ఏర్పాటు చేసుకొని అక్కడ నుండి కూడా మద్యం సప్లై చేస్తున్నారు. గ్రామాల్లో జరుగుతున్న విచ్చలవిడి మద్యం దోపిడీ పై అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ యంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎం గిరి మండల నాయకులు వెంకటేశ్వర్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ సి సి కేడెట్లు దేశభక్తిని పెంచడంలో సామాజిక బాధ్యత పోషిస్తుంది

ఎన్. సి. సి , సి .టీ. ఓ,జి రవి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :







ఓదెల మండలంలోని పొత్కపల్లి జెడ్పిహెచ్ఎస్‌లో ఎన్ సి సి డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు వై శ్రీనివాస్ ఎన్ సి సి ని గురించి విద్యార్థులకు వివరించారు. భారతదేశంలో ఎన్ సి సి కి ఉన్న ముఖ్యమైన పాత్రను గుర్తుచేస్తూ, అది కేవలం శిక్షణ మాత్రమే కాకుండా, దేశ సేవకు సన్నద్ధమయ్యే ఒక గొప్ప అవకాశం అని చెప్పారు ఎన్ సి సి కేడెట్లు దేశభక్తిని పెంచడంలో, సామాజిక బాధ్యతను ముందుకు తీసుకెళ్లడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.వేడుకలలో భాగంగా ఎన్ సి సి కేడెట్లు పాఠశాల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచే కార్యక్రమాన్ని చేపట్టారు. తాము నివసిస్తున్న ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం ద్వారా సమాజానికి పాఠం చెబుతామని వారన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ చెట్లను నాటారు ఈ కార్యక్రమం పర్యావరణానికి మేలు చేయడమే కాకుండా, మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించే సంకల్పాన్ని వ్యక్తం చేసింది ఈ సందర్భంగా కేడెట్లు స్వయంగా తామిచ్చే సేవల పట్ల గర్వభావాన్ని వ్యక్తం చేస్తూ తమ లక్ష్యాలను మరింత స్పష్టంగా చేసుకున్నారు. ఉపాధ్యాయులు, స్థానికుల ప్రోత్సాహంతో ఈ కార్యక్రమం మరింత విజయవంతమైంది.యువత దేశ భవిష్యత్తుకు ఆదర్శంగా ఉండాలి అని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో సామాజిక స్పృహను పెంపొందించడంలో ఎంతో తోడ్పడతాయని పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి. భద్రయ్య ,జైపాల్ రెడ్డి, రామకృష్ణ, రమేష్, ఎన్ శ్రీనివాస్, టి రవీందర్, హరికృష్ణ ,రఘుపతి, అమృత కిషోర్, ఈ శ్రీనివాస్,సంజీవ్, పద్మావతి, సృజన, సి ఆర్ పి లు రాజేందర్, తిరుపతి, ఆఫీస్ సబార్డినేట్ శంకరయ్య, రాజనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగా అధికారంలో ఉండి వరద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం ఎందుకు అందజేయలేదో సబితా ఇంద్రారెడ్డి తెలియజేయాలి

గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మీడియా కోఆర్డినేటర్ పాండురంగారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 24 చిక్కిరి శ్రీకాంత్



2020 లో వరదల్లో చనిపోతే తను మంత్రిగా అధికారం లో వుండి కూడా మూడు సంవత్సరాలు గడిచినా ఎందుకు నష్టం పరిహారం ఇవ్వలేదో సబితా ఇంద్రారెడ్డి ప్రజలకు తెలియజేయాలని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్,మీడియా కోఆర్డినేటర్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు.ఆదివారం విలేఖరులకు అందజేసిన పత్రికా ప్రకటనలో పాండురంగా రెడ్డి మాట్లాడుతూ 2020 లో వచ్చిన వరదల్లో కందుకూరు మండలానికి చెందిన ఇద్ద వ్యక్తులు ప్రమాద వశాత్తు వరద నీటిలో కొట్టుకు పోతే ఇదే నియోజకవర్గం నుండి నాటి ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగిన సబితా ఇంద్రారెడ్డి బాధితులకు మూడు సంవత్సరాలు అయినా ఎందుకు నష్టం పరిహారం ఇవ్వలేదో తెలయజేయకుండా గురువిందా నీతిలా తన వైఫల్యాన్ని కప్పి పచ్చుడానికి ప్రజా ప్రభుత్వం మీద నెపం మోపడం ఎంతవరకూ సమంజసమో సబితా ఇంద్రారెడ్డికే తెలియాలి అని అన్నారు. కేంద్రం నుండి విపత్తు నివారణ ద్వారా వచ్చిన నిధులను దారి మల్లించి ప్రభుత్వ ఖజానాను దివాలా దీయించి ఎన్నకల ముందు మంజూరు పత్రాన్ని బాదిత కుటుంబ సభ్యుల చేతిలో పెట్టి ప్రజలను మభ్యపెట్టి దొడ్డి దారిలో గెలిసి తన వైపల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఈ రోజు సబితా ఇంద్రారెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని నిందిచడం తగదని పాండురంగా రెడ్డి హితువు పలికారు.ధన్యవాదములతో... తమ విశ్వసనీయకప్పాటి పాండురంగా రెడ్డి




# బంజారా,లంబాడీ జాతి ఐక్యతా వర్ధిల్లాలి

ఛలో "గోర్ మళావ్" బహిరంగ సభ సంగారెడ్డిబంజారా జాతి సాంప్రదాయానికి రక్షకులుగా ఉంటూ జాతి ఔన్నత్యం కోసం కృషి చేస్తాంగిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు రాజు నాయక్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని వివిధ తండలబంజారా నాయకులు తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లా,గుడితాండాలో దేశవ్యాప్తంగా ఉన్న బంజారా,లంబాడీ జాతి ఐక్యతా కోసం లక్షలాదిమంది ప్రజానీకంతో భారీ సమ్మేళనం నిర్వహించారు."గోర్ మళావ్" పేరుతో సంగారెడ్డిలో భారీ బహిరంగ సభను నిర్వహించడంతో ఈ కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా,పరిగి నియోజకవర్గం నుంచి వేలాదిమంది తరలివెళ్ళడం జరిగింది.ఈ సందర్భంగా గిరిజన ఉపాధ్యాయుల సంఘం ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు రాజు నాయక్ మాట్లాడుతూ మా బంజారా, లంబాడ సాంస్కృతిని, సాంప్రదాయాన్ని పరిరక్షించుకోవడానికి, జాతి ఐక్యత కోసం గోర్ సిక్వాడీ ఆధ్వర్యంలో తలపెట్టిన "గోర్ మళావ్" సభను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.రాజకీయంలో, విద్యలో,ఉద్యోగంలో బంజారా జాతికి సమానవాటా ఇవ్వడంతో పాటు బంజారా ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్,కాశీనాథ్ మహారాజ్,హాతీరాం మహారాజ్ ఆశయ సాధన కోసం అనునిత్యం అంకితభావంతో పని చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బంజారా బిడ్డలు పాల్గొన్నారు.


## విద్య వైద్యం కాంగ్రెస్ ప్రభుత్వం తోటే సాధ్యం రాజేందర్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 24 చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం అమీర్పేట గ్రామానికి చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు ఏ రాజేందర్ విలేకర్ సమావేశంలో మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే మొదట విద్యా ఉద్యోగ వైద్యం దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగ విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాలలో డాక్టర్లుగా నార్సింగ్ హెూమ్ కాలేజ్ మహేశ్వరం నియోజకవర్గంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచెన్నగారి లక్ష్మారెడ్డి చేస్తున్న కృషికి మహేశ్వరం నియోజకవర్గం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ నిజమైన ప్రజా సేవకులు అని కొనియాడుతున్నారు ఉన్నారు నర్సింగ్ హెూమ్ కాలేజ్ మహేశ్వరం నియోజకవర్గానికి రావడం చాలా సంతోషకరమైన విషయం హర్షం వ్యక్తం చేస్తూ ఉన్నాను ఏ రాజేందర్ అమీర్పేట గ్రామ శాఖ అధ్యక్షులు మహేశ్వరం మండల సీనియర్ నాయకులు

## పెంచిన ఎరువుల ధరలు తగ్గించాలి




ఏం గిరి న్యూ డెమోక్రసీ నేత.
ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి.మంద అశోక్

రైతంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, అతివృష్టి అనావృష్టితో పంటలు సరైన దిగుబడి రాక ఇబ్బందులు పడతా ఉంటే రైతులు యాసంగి పంటలకు మరల సిద్ధమవుతున్న దశలో 1350 ఉన్న డీఏపీ కట్టను 1650 రూపాయలకుఒకేసారి పెంచడం దారణమైంది పెంచిన డీపీ ధరను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాం రైతాంగం పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇస్తామని హామీని పార్లమెంటులో చెప్పినప్పటికీ నేటికీ అమలు కాలేదు 65% వ్యవసాయంపై ఆధారపడి ప్రజలు జీవిస్తున్నారని అటువంటి వ్యవసారంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు క్రమంగా తగ్గిస్తూ ఆ పథకాన్ని ఎత్తివేసే కుట్ర చర్యలు పాల్పడుతున్నారని అన్నారు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం, )పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26న జరిగే దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాల్లో అన్ని వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘ ఏఐకేఎంఎస్ బోనకల్ మండల నాయకులు పి వెంకటేశ్వర్లు బెజవాడ రోశయ్య జక్క మోహన్ రావు చావ వీరభద్రం కోరారు.

## హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వోడితల ప్రణవ్ బాబుకి ఘన సన్మాన%శీ ...



ఏఎంసీ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాసరెడ్డి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా నియామకమైన ఇల్లంతకుంట మండలం లక్ష్మాజి పల్లి గ్రామానికి చెందిన ఉప్పుల శ్రీనివాస రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిని గజమాలతో సత్కరించి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు రైతు సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ పథకాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోడిశాల పరమేష్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, మూడెత్తుల మల్లేష్, ఎడ్ల కిషన్ రెడ్డి, ఉప్పుల అమరేందర్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి లాల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

బోనకల్ మండలం ఆలపాడు గ్రామంలోని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు శ్రీ రామ సహాయం రామిరెడ్డి చొరవతో మంజూరి అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆలపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు బుంగ రాములు చేతుల మీదగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోనకల్ మండల బీసీ సెల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు క్లస్టర్ ఇంచార్జ్ కందుల పాపారావు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తోటకూర వెంకటేశ్వరరావు గీత కార్మిక సంఘం ప్రెసిడెంట్ కందుల సత్యం మైనారిటీ నాయకుడు షేక్ నాగుల్ మీరా వేల్పుల రమేష్ మరీదు రోశయ్య కందుల శ్రీను మరీదు సైదులు మల్లాది లింగయ్య కొమ్ము ప్రసాద్ లబ్ధిదారుల వివరాలు అన్నబోతు వీరబాబు 33000 వేలు మంద రుక్మిణి 21,000 వేలు బెజవాడ నాగమణి 19500 వేలు బుంగ నాగమణి 12000 వేలు ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## టి డబ్ల్యూ జె ఎఫ్ హుజూరాబాద్ నియోజకవర్గ కమిటీ యధావిధిగా కొనసాగింపు..



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టి డబ్ల్యూ జె ఎఫ్) హుజురాబాద్ నియోజకవర్గ కమిటీ యధావిధిగా కొనసాగింపు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిరుపతి రెడ్డి,బాబురావు ల సమక్షంలో ఆదివారం జమ్మికుంట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో సభ్యులందరు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కమిటీ అధ్యక్షులుగా (కన్వీనర్ ) సౌడమల్ల యోహాను, కార్యదర్శిగా (కో కన్వినర్) యెబూషి సంపత్ లు నియోజకవర్గ మహాసభలు జరిగే వరకు ఈ యొక్క కమిటీ కొనసాగిస్తున్నట్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో జర్నలిస్ట్ అందరం ఐక్యంగా ఉంటూ మనం ఎదుర్కొంటున్న సమస్యలను ,మన హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## టీజేఎంయు జిల్లా అధ్యక్షుడి సోదరుడి మరణం సంతాపం వ్యక్తం చేసిన యూనియన్ సభ్యులు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమెళ్ళ శంకర్ సోదరుడు కురిమెళ్ళ నారాయణ 58 సంవత్సరాలు అకాల మరణం గుండె నొప్పితో మృత్యు వెంటాడినది సదరు వ్యక్తి కొత్తగూడెం పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం లో 25 సంవత్సరాల పాటు కీలక బాధ్యతల్ని నిర్వర్తించి తన కమ్యూనిటీకి సేవ చేసి నారు. కొత్తగూడెం శాసనసభ్యులు కోణంనేని సాంబశివరావు సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా అంతిమయాత్రలో పాల్గొని తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.వారు మాట్లాడుతూ పుట్టిన ప్రతి మనిషి గిట్టక తప్పదని జన్మించిన ప్రతి మనిషి తన జీవితంలో చేసినటువంటి సేవలు గొప్పవని తెలిపారు అనంతరం సోదరుడైన తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ అధ్యక్షుడు కురుమళ్ళ శంకర్ని ఓదారుస్తూ ధైర్యంగా ఉండాలని అన్నివేళలా మీకు అండగా మేము ఉంటామని తెలియజేశారు. ఈ యొక్క అంతిమ దహన సంస్కారాల్లో తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ సభ్యులు. తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం, జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కొదుమూరి సత్యనారాయణ బండి రాజు గౌడ్ భూపతి శ్రీనివాస్ మరియు నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల శ్రీనివాస్ గౌరవ అధ్యక్షుడు కొమరవెల్లి రవీందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల సదానందం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉబ్బనపల్లి కాశయ్య నాయి బ్రాహ్మణ అధికార ప్రతినిధులు పెద్దలు సభ్యులు తదితరులు పెద్ద మొత్తంలో పాల్గొని నివాళులర్పించారు.

## నేడు మన్సన్ పల్లి ఎక్స్ రోడ్ మరియు డబిల్ గూడ గ్రామాలలో విద్యుత్ సరఫరా బంద్



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 24 చిక్కిరి శ్రీకాంత్

నేడు అనగా 25వ తేది సోమవారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు 11%ఖుఎ% మనసానపల్లి ఫీడర్ లో చెట్ల కొమ్మలు తొలగించబడును. కావున మనసానపల్లి, చౌరస్తా, డబిల్ గూడ గ్రామాలలో విద్యుతు అంతరాయం ఉంటుంది, కావున వినియోగ దారులు సహకరించగలరు మహేశ్వరం ఏఈ చక్రపాణి తెలియజేశారు


## సీఎం సహాయ నిధి పేదలకు కొండంత భరోసా




బాధిత కుటుంబలకు చెక్కులను ని అందజేసిన:డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారురాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు,ఏఐసీసీ కార్యదర్శి.
ప్రజా గొంతుక పెబ్బేరు

పెబ్బేరు పట్టణ కేంద్రంలో ఉమ్మడి మండలలకు సంబంధించిన 27 మంది వివిధ శాస్త్ర చికిత్సలు చేసుకున్న బాధితులకు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు గారు పెబ్బేరు పట్టణ మండలం సంబంధించిన 322500 లక్షల రూపాయలను శ్రీరంగాపూర్ మండలం సంబంధించి 343400 రూపాయల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను బాధితులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.రాములు యాదవ్, పెబ్బేర్ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి,రామాపురం సహదేవుడు,మాజీ ఎంపీటీసీ సభ్యుల ఎల్లాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యంగులకు చేయూతగా సబితా ఇంద్రారెడ్డి



మీర్పేట్ కార్పొరేషన్ పరిధిలోని 4 వ వర్డ్ సిద్దాల పద్మా అంజయ్య ఆధ్వర్యంలో దివ్యంగులు అన్నతమ్ములు బొడ్డు.రాములు,బొడ్డు లక్ష్మన్కు పి.సబితా ఇంద్రారెడ్డి మూడు చక్రాల వాహనాలు ఇచ్చి వారికి చేయుతగా నిలిచారు. అండగా నిలిచిన సబితమ్మ కి కృతజ్ఞతలు తెలిపారు రాములు లక్ష్మన్ కార్యక్రమంలో బాడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి.రాంరెడ్డి ,మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల.కామేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కూడా గ్రీన్ పార్క్ జోన్ భూముల సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డినీ సన్మానించిన రైతులు

ప్రజా గొంతుక న్యూస్/ వరంగల్ జిల్లా/ ప్రతినిధి:



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని వడ్డేపల్లికి చెందిన రైతులు ఈరోజు హనుమకొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారిని ప్రత్యేకంగా సన్మానించుకుని ధన్యవాదాలు తెలిపారు.గత కొన్ని ఏళ్లుగా %ఖఖణూ% గ్రీన్ పార్క్ జోన్ లో ఆగి ఉన్న భూములకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించిన సందర్భంగా ఈ రోజు రైతులు ఎమ్మెల్యే గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నాగరాజు,డివిజన్ అధ్యకులు పున్నం మరియు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం ద్వారానే బానిస బతుకులకు విముక్తి

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది):





భారత రాజ్యాంగం ద్వారా బానిస బతుకులకు విముక్తి కలిగినదని అటువంటిరాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పికొట్టాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.టిజి ఓ నేత జెల్ల సుధాకర్, దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) మెదక్ జిల్లా కమిటీ ల అధ్వర్యంలో మెదక్ ఇందిరాగాంధీ స్టేడియంలో 75 ఏళ్ళ భారత రాజ్యాంగ ఉత్సవం జరిగింది. ఈ ఉత్సవానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కివెంకటయ్య హజరై మాట్లాడుతూ కుల వివక్ష ,నేరాలకు భారత రాజ్యాంగం శిక్షలు వెస్తుందన్నారు. దేశానికి దక్షణ భారత దేశంలో రెండవ రాజధాని వుండాలని బాబాసాహెబ్ ముందు చూపుతో ప్రతిపాదన బాబాసాహెబ్ ముందు చూపు కు నిదర్శనమన్నారు. బోధించు,సమికరించు పోరాడి బానిస సంకెళ్ళ నుండి విముక్తి పొందాలన్నారు.హైకోర్టు న్యాయవాది పొన్నం దేవరాజ్ గౌడ్, మాట్లాడుతు మను అధర్మ శాస్త్రం రాజ్యాంగం గా చెలమణి అయి బహుజనులను చదువుకు,ఉద్యోగాలకు,రాజకీయ అధికారం,సంపద లేకుండా చెసిందన్నారు.తొలి మనిషిని మనిషిగా చూడ నిరాకరించిందన్నారు.డాక్టర్ బిఆర్ .అంబేద్క ర్ అందించి న భారత రాజ్యాంగం వల్ల విద్య,ఉద్యోగాలు ,సంపద లు వచ్చాయన్నారు. టిఎన్ జి ఓ సంఘం జిల్లా అధ్యక్షుడు నరేందర్, మాట్లాడు తూ భారత నేటికి కుల,మత వివక్షలు కొనసాగుతున్నాయన్నారు. నిద్రలో వున్న బిసిలు మెల్కోని రాజకీయ అధికారాన్ని సాధించుకొవాలన్నారు.బ్రిటిష్ ప్రభుత్వం తర్వాత బిసి ల కుల గణన జరపలెదన్నారు. ప్రస్తుతం జరుపుతున్న కులగణన ద్వారా మనమెంత మందిమొ జనాభా లెక్కలు బయటకు వస్తాయన్నారు.బిసిలకు విద్య,ఉద్యోగా లలో మాత్రమే రిజర్వేషన్ లు అమలవుతున్నాయని చట్ట సభలలో రిజర్వేషన్ లు లేవన్నారు.ఇడబ్లు ఎస్ రిజర్వేషన్ పేరుతో అధిపత్య కులాలు ఎస్సీ ఎస్టీ, బిసి ల ఉద్యోగాలను దొచుకుంటున్నారన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందన్నారు.భారత రాజ్యంగం వెలుగులో సమసమజా నిర్మాణానికి పునాదులు వెయాలన్నారు.డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, మాట్లాడు తు స్వేచ్ఛ,సమానత్వం సొదరభావం ,సామాజిక,ఆర్ధిక,రాజకీయ న్యాయన్ని భారత రాజ్యంగం అందించిందన్నారు. కొట్లాది మంది అణగారిన వర్గాల జివితాల్లో వెలుగులు నింపిన 75 ఏళ్ల భారత రాజ్యాంగ ఉత్సవాన్ని పండుగుల నిర్వహించాలన్నారు.రాజ్యాంగ దినొత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బి.అర్.అంబెద్కర్ కాంస్య విగ్రహ కమిటి అధ్యక్షులు గంగాధర్,బహుజన నాయకులు రాచకొండ వెంకన్న,గౌడ సంఘం నాయకులు బాల్ రాజ్ గౌడ్,తెలంగాణ సాంఘిక గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మావతి, గిరిజన గురుకుల విద్యాలయం ఉపాధ్యాయరాలు అర్చన కులకర్ణ,డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజివ్,జిల్లా కార్యదర్శి దయా సాగర్,వివిధ సంఘాల నేతలు అహ్మద్,బ్యాగరి వేణు,గరుగుల శ్రీ నివాస్,న్యాయవాది సిద్దిరాములు విశ్రాంత ఉపాధ్యాయులు రాధకిషన్,మానయ్య,కుంట బాల్ రాజు,నాగరాజు,నాంపల్లి,బొట్టు నర్సింగ్ రావు,నిజాంపేట మాజీ ఉప సర్పంచ్ బాబు,నాయక్ తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.అర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి వెలిగించారు. ఎస్టీ గురుకుల విద్యార్థినిలు సానియా,శ్రీ లత లు రాజ్యాంగ పిఠికను ప్రతిజ్ఞ చెయించారు.ఎస్సీ గురుకుల విద్యార్థిని బార్గవి వార్తలు చదివారు. రాజ్యాంగం పై నిర్వహించిన వ్యాస ,క్విజ్ పొటిల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.మెదక్ జిల్లా కేంద్రం లో అంబేద్కర్ భవనానికి ఎకరం స్థలం కేటాయించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు జెల్ల సుధాకర్, గంగన్న,నరేందర్,బొందుగుల నాగరాజు లు వినతి పత్రం సమర్పించారు. కళాకారుడు మధు అంబేద్కర్ ను స్మరిస్తూ పాటలు పాడారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు కనగర్తి విద్యార్థులు...



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లో పెద్దపల్లి జూనియర్ కాలేజి గ్రౌండ్ వేదికగా జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ క్రీడల్లో దాసరి పద్మ హమ్మయ్య జడ్పిహెచ్ఎస్ కనగర్తి కి చెందిన విద్యార్థులు అనవేణ అర్చన.తాళ్లపెల్లి రాజ్ కుమార్. ముద్దమల్ల అజయ్ కుమార్ లు బంగారు పథకాలతో ఉత్తమ ప్రతిభ కనబరిచి డిసెంబర్ 1వ తేదీన మంచిర్యాల లో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పల్గొనబోతున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై . రమేష్ తెలిపారు.విద్యార్థులు సాధించిన పథకాలు అనవేణ అర్చన లాంగ్ జంప్ గోల్డ్ మెడల్ తల్లపెల్లి రాజ్ కుమార్ కిడ్స్ జావెలిన్ గోల్డ్ మెడల్ ముద్దమల్ల అజయ్ 100/400/600/శాట్ పుట్ రన్ గోల్డ్ మెడల్ పిట్టల అక్షిత సిల్వర్ 100 మీ రన్ పతకాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్తగూడెంకు రాష్ట్ర మంత్రి తుమ్మల



కూనంనేనితో కలిసి రూ.1.50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రూ.4కోట్లతో నిర్మించిన గ్రంధాలయ భవనం ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి )నవంబర్ 24/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (కొత్తగూడెం ) రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం కొత్తగూడెంలో పర్యటించనున్నారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి చుంచుపల్లి మండలం నందతాండ నుంచి హౌసింగ్ బోర్డు కాలనీ, రాందాస్ తండా, బంజారా కాలనీ మీదుగా వికలాంగుల కాలనీవరకు రూ.1.50కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు ఉదయం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం రూ. 4కోట్లతో నిర్మించిన నూతన జిల్లా గ్రంథాలయాన్ని వారి ప్రారంభించనున్నారు. అనంతరం పలు ప్రైవేటీ కార్యక్రమాల్లో వారు పాల్గొననున్నారు.

## చిన్నారికి ఆశీస్సులు అందించిన సబితా ఇంద్రారెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 24 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బాలాపూర్ మండలం జిల్లెల గూడ కమల నెహ్రూ నగర్ కాలనీ వాస్తవ్యులు గడ్డమీది.రేఖ లక్ష్మన్ ముదిరాజ్ గార్ల కూతురు చిరంజీవి ?నిత్యా శ్రీ? మొదటి పుట్టినరోజు " శ్రీ కన్వెన్షన్ హాల్ " గాయత్రి నగర్ లో జరిపిన కార్యక్రమంలో ముఖ్యాతిగా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన మన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలుసబితా ఇంద్రారెడ్డి,తో పాటు మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల.కామేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టెయిల్ ఎండ్ ప్రాంతాల ఆయకట్టు సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్...

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు

సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తో రైతులకు అధిక లాభం

ఆర్థిక వనరులు సమకూరుస్తూ ఒక్కో హామీ అమలు చేస్తున్నాం.

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







టెయిల్ ఎండ్ ప్రాంతాల ఆయకట్టు సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్ నిలుస్తుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు.ఆదివారం ధర్మారం మండలంలో పత్తిపాక గ్రామంలో నిర్మించు ప్రతిపాక రిజర్వాయర్ స్థలాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పరిశీలించారు.అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం ద్వారా పెద్దపల్లి జిల్లా రైతాంగానికి మేలు జరుగుతుందని ఆలోచనతో ఇక్కడి ప్రజాప్రతినిధులు నీటి పారుదల శాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి ప్రాథమిక పనులు ప్రారంభించామని అన్నారు. రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన స్థలం, భూ సేకరణ ప్రతిపాదనలు , ఇతర అంశాలతో కూడిన డిపిఆర్ తయారు చేస్తున్నామని అన్నారు.ప్రభుత్వం చేపట్టే పత్తిపాక రిజర్వాయర్ ద్వారా జిల్లాలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందుతూ 2 లక్షల 40 వేల ఎకరాల స్థిరీకరణతో పాటు నూతనంగా 10 వేల ఎకరాల ఆయకట్టు వస్తుందని అన్నారు. అతి తక్కువ ఖర్చుతో అధిక లాభం సమకూరే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. టెయిల్ ఎండ్ ప్రాంతాల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా పత్తిపాక రిజర్వాయర్ నిలుస్తుందని మంత్రి అన్నారు.గతంలో కూడా జిల్లాకు ఆయకట్టు అందించే ఎస్ ఆర్ ఎస్ పి, ఎల్లంపల్లి, వరద కాలువ, మిడ్ మానేరు, లోయర్ మానేరు డాం ప్రాజెక్టులను తమ హయాంలోని నిర్మించామని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం కోసం స్థానిక ప్రజా ప్రతినిధులైన ప్రభుత్వ విప్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ప్రభుత్వంపై బాగా ఒత్తిడి తీసుకొని వచ్చారని అన్నారు. పెద్దపల్లి జిల్లా రైతుల చిరకాల ఆకాంక్ష పత్తిపాక రిజర్వాయర్ నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగుల వేస్తుందని, రైతులతో సంప్రదింపులు జరుగుతూ ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీ అమలు చేస్తున్నామని అన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో గతంలో ఎన్నడు లేని విధంగా మన రైతు సోదరులు అత్యధికంగా వరి సాగు జరిగే ఉత్పత్తి సాధించారని, వరి పంటకు మద్దతు ధరతో పాటు సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో రైతులకు ప్రతి బస్తాకు నాలుగు నుంచి ఐదు కేజీలు తరువు పేరుతో మోసం చేశారని, తమ ప్రజా ప్రభుత్వంలోకి రాగానే తరుగు లేకుండా పూర్తి స్థాయి పంట కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ నుంచి సన్న రకం ధాన్యం వడ్లకు బోనస్ రైతులకు అందుతుందని, ఈ కార్యక్రమం వల్ల రైతులు చాలా సంతోషంతో ఉన్నారని మంత్రి తెలిపారు.ఆర్థిక వనరులను సమకూరుస్తూ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తామని అన్నారు.మన జిల్లా నుంచి గోదావరి జిల్లాలో తరలిస్తూ ఇక్కడ ఆయకట్టు పెంచడంలో గత ప్రభుత్వాలు ఘోర వైఫల్యం పొందాయని, మన దగ్గర బ్యారేజీలు నిర్మించినా ఎటువంటి అదనపు ఆయకట్టు రాలేదని అన్నారు.పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,పెద్దపల్లి ప్రాంత రైతన్నల దశబ్దాల కల నెరవేరబోతోంది,పెద్దపల్లి ప్రాంత రైతన్నల నీటి కష్టాలు తీరనున్నాయి.పత్తిపాక ప్రాజెక్టును నిర్మిస్తామని గత 10 ఏళ్ల పాటు ప్రజలను మభ్యపెట్టి మోసం చేసిన చరిత్ర మాజీ సీఎం కేసీఆర్ మరియు మాజీ భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు విమర్శించారు.పెద్దపల్లి జిల్లా జలాలను మెదక్ జిల్లాకు, సిరిసిల్ల ప్రాంతానికి తీసుకువెళ్లిన బీఆర్ఎస్ నేతలు ఈ ప్రాంత రైతాంగానికి తీరని మోసం చేశారని మండిపడ్డారు. పత్తిపాక ప్రాజెక్టు నిర్మిస్తామని స్వయంగా ఇక్కడికి వచ్చి సీఎం కేసీఆర్ ఎన్నోసార్లు ప్రకటించి మాట చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి తీరుతామని ప్రకటించిన ఈ దిశగా అడుగులు ముందుకు వేస్తోందని చెప్పారు. మంత్రి శ్రీధర్ బాబు మరియు తామంతా కలిసి సీఎం రేవంత్ రెడ్డి తో పత్తిపాక నిర్మాణం కోసం ప్రకటన చేయించడం జరిగిందని చెప్పారు. ఈ నిర్మాణం పూర్తి చేసి తీరుతామని స్పష్టం చేశారు. దీనివల్ల పెద్దపల్లి జిల్లాలో మరియు నియోజకవర్గంలో ఎప్పటికీ సాగునీటి సమస్య ఉండదని, జిల్లాలోని శ్రీరాంసాగర్ డి 83. డి 86 కెనాల్ ల కాల్వ చివరి ఆయకట్టు వరకు పుష్కలమైన నీరు అందించడం జరుగుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ప్రాజెక్టుల నిర్మాణాలు జరిగాయని చెప్పారు. ఎగువ, దిగువ ప్రాజెక్టులు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంత భూములకు సాగునీరు అందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పంటలు ఎండిపోవాలని, ప్రాజెక్టులు నిర్మించవద్దని , తద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి చెడ్డ పేరు రావాలని బీఆర్ఎస్ నేతలు కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారని ఎమ్మెల్యే విజయరమణ రావు అన్నారు. వారు అలాగే ఏడుస్తూ రాజకీయంగా బొందలో కలిసిపోవడం ఖాయమన్నారు. పత్తిపాక రిజర్వాయర్ నిర్మించి పెద్దపల్లి ప్రాంత రైతన్నల కష్టాలను తీరుస్తానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, నీటిపారుదల శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నవంబర్ 26కు వాయిదా...

జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

మంథని ప్రాంతంలో నవంబర్ 25న జరగాల్సిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నవంబర్ 26కు వాయిదా పడిందని జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 25న మంథని లో జరగాల్సిన ప్రజా ప్రభుత్వం పిలిచింది కార్యక్రమం నవంబర్ 26 కు వాయిదా పడిందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నవంబర్ 26న మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో మధ్యాహ్నం 2 గంటలకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి మంత్రులు, ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మంథనిలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి పర్యటన నవంబర్ 26కు వాయిదా... మంత్రి పిఏ ఏ.చంద్రశేఖర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

మంథనిలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు పర్యటన నవంబర్ 26కు వాయిదా పడిందని మంత్రి పిఏ ఏ.చంద్రశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం జరగాల్సిన మంత్రి పర్యటన మంగళవారానికి వాయిదా పడిందని అన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం ఉదయం 11 గంటలకు 7 కోట్లతో ఖానాపూర్ నుంచి ఎల్ మడుగు కు నిర్మించనున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు, మధ్యాహ్నం ఒంటిగంటకు నాగారంలో 20 లక్షలతో నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మంగళవారం మధ్యాహ్నం రెండు గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని, అన్ని అంగన్వాడి సంబంధించిన పిల్లలకు నూతన దుస్తులు ఫర్నిచర్ పంపిణీ చేస్తారని, మంత్రి పర్యటన సందర్భంగా పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని మంత్రి పిఏ చంద్రశేఖర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# చదరంగం ఆటతో మేధాశక్తి పెంపొందుతుంది

**చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు అభినందనీయం**

**- క్రీడా కారులు నైపుణ్యతను సాధించేందుకు పోటీలు దోహదం**

**-ఉమ్మడి నల్లగొండ చెస్ విజేతలకు బహుమతి ప్రధానం చేసిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి**

**ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:**



శారీరక శ్రమ లేకుండా బ్రెయిన్ పవర్తో ఆడే ఆట చదరంగమని ఈ ఆటతో మేధాశక్తి పెంపొందుతుందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఓపెన్, అండర్ 11, 15 చదరంగ పోటీల్లో విజేతలకు బహుమతి ప్రధానం చేసి మాట్లాడారు. చిన్ననాటి నుంచి చదరంగం ఆట అంటే నాకు మక్కువ ఎక్కువని ఈ ఆటకు బ్రెయిన్ పవర్తో పాటు ఎంతో ఓపిక ఉండాలన్నారు. చెస్సు ప్రోత్సహించడంలో ప్రభుత్వాలకంటే అసోసియేషన్లు, ఎన్జఓలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయన్నారు. క్రికెట్ కంటే ఎక్కువగా ఒకప్పుడు ప్రపంచ చెస్ పోటీలు జరుగుతుంటే ప్రజలంతా చెస్ చాంపియన్ షిప్ ఎవరికి వస్తుందా అని ఆసక్తిగా ఎదురు చూసేవారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచే కాకుండా సూర్యాపేట జిల్లా నుంచి కూడా ఎంతో మంది చెస్ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించారని అన్నారు. జిల్లా చెస్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఈ పోటీలను నిర్వహించడం తల్లిదండ్రులు తమ పిల్లలను క్రికెట్, సెల్ఫోన్ వైపు వెళ్ళకుండా ప్రోత్సహించి పోటీలకు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో విజేతలై మెడల్స్ పొందని వారు వచ్చే పోటీల్లో బాగా ఆడి మెడల్స్ పొందాలన్నారు. అనంతరం ఓపెన్ కెటగిరి, అండర్ 11, అండర్ 15పోటీల్లో విజేతలైన బాల బాలికలకు షీల్డులతో పాటు నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెరుకు సుధాకర్, గోపగాని వెంకటనారాయణగౌడ్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, నెమ్మాది భిక్షం, మీలా వంశీ, జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్.సతీష్ కుమార్, జాయింట్ సెక్రటరీ లింగారెడ్డి, ట్రెజరర్ వెంకటమురళి, ఆర్బిటర్స్ కరుణాకర్, విశ్వప్రసాద్, జానయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు కంగ్టి మండల కమిటీ ఎన్నిక ..!

**కంగ్టి, నవంబర్ 24,** ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :




సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల మాల మహానాడు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని నారాయణఖేడ్ డివిజన్ అధ్యక్షులు విశ్వనాథ్, ఉపాధ్యక్షులు ఎం. సాయిలు, సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. మండల అధ్యక్షుడిగా గైని సాయిలు, ఉపాధ్యక్షులుగా సిద్రం, ప్రధాన కార్యదర్శిగా జుల్లే శంకర్, ట్రెజరీ గైని పండరి, కమిటీ సభ్యులుగా గైని భూమయ్య, శంకర్, లాలు, నగేష్, ఎన్నికయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు మాట్లాడుతూ.. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో మాల మహానాడు సంఘం బొలోపేతం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలో అన్ని గ్రామాల మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

# దేశానికి దిక్సూచి జనసేనాని

### జనసేనపార్టీ ఇంచార్జ్ గాదె పృథ్వి



ప్రజా గొంతుక/స్టేషన్ ఘనపూర్జాతీయ రాజకీయాల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెరగని ముద్ర వేసి దేశానికి దిక్సూచి అయ్యారని జనసేనపార్టీ రాష్ట్ర నాయకులు,నియోజకవర్గ ఇంచార్జ్ గాదె పృథ్వి అన్నారు.నియోజకవర్గ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో యన్డిఎ మహాయుతి కూటమి అభ్యర్థుల తరుపున జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రచారం చేసి ప్రచారం చేసిన అన్నీ స్థానాల్లో అభ్యర్థులను గెలిపించారని పేర్కొన్నారు.మహారాష్ట్ర రాజకీయ చరిత్రలోనే బీజేపీ ఎప్పుడు గెలవని స్థానాల్లో కూడా అభ్యర్థులను గెలిపించి జాతీయస్థాయిలో రికార్డు సృష్టించారని తెలిపారు.పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యూహాలతో దేశం మొత్తం జనసేన వైపు చూస్తుందన్నారు.జాతీయ రాజకీయాల్లో అధినేత పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేస్తున్నారన్నారు.రానున్న రోజుల్లో జనసేన బలమైన పార్టీగా మారబోతుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాజకీయాల్లో కూడా జనసేన చురుకైన పాత్ర పోషిస్తుందన్నారు.తెలంగాణలో ప్రజల తరుపున జనసేనపార్టీ పోరాడుతుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగడుతూ ఆరు గ్యారంటీల అమలుకై జనసేన పోరాటానికై సిద్ధమైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు మహమ్మద్ రజాక్,మునిగాల పవన్,భాషబోయిన సమ్మయ్య,అక్కెనపల్లి సాయి, గ్యార బన్నీ, సంజయ్,ఉస్సన్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఆకాంక్ష విద్యార్థి ఎంపిక

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి షేక్ షాకీర్ హాలియా నవంబర్ 25**



అనుముల మండలం మున్సిపాలిటీ పరిధిలో ఆకాంక్ష హై స్కూల్లో చదువుతున్న విద్యార్థి %=%. అరవింద్ ఈనెల 23 24 25న తెలంగాణ రాష్ట్ర స్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న నెట్ బా ల్ పోటీలకు పాల్గొంటున్నాడు. ఆ విద్యార్థిని కరస్పాండెంట్ మేడేపల్లి మోహన్ రావు ప్రిన్సిపాల్ మోదల రవీందర్ డైరెక్టర్ ఉన్నం శ్రీను బాబు వ్యాయామ ఉపాధ్యాయుడు ఆవుల చంద్రశేఖర్ యాదవ్ మరియు ఉపాధ్యాయ బృందం ఈ సందర్భంగా విద్యార్థిని అభినందించారు.

# కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకునే గొప్ప నాయకుడు జగన్



ప్రజా గొంతుక /హైదరాబాద్ జగనన్న నేరుగా ఎదుర్కోలేక ఏదో సాకు చెప్పి లేనివి ఉన్నవిగా చూపించి జగనన్నను ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారు అని జగన్మోహన్ రెడ్డి అభిమాని బొడ్డు ప్రవీణ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెన్నుపోటు పొడవడానికి షర్మిల సహా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ జగనన్న మీద పెద్ద ఎత్తున ఏదో ఒక విధంగా ఆయనను అనగదొక్కాలని పెద్ద ప్రయత్నం ఆంధ్ర ప్రదేశ్ లోని జరుగుతున్నది యావత్తు తెలుగు ప్రజలు రాజశేఖర్ అభిమానులు జగనన్న అభిమానులు చూస్తూ ఇలాంటి వెన్నుపోటు రాజకీయాలు పనిచేయాలని చంద్రబాబు నాయుడుకు సూచిస్తూ ఇప్పుడే మొదలైనటువంటి రాజకీయ ప్రస్థానం పవన్ కళ్యాణ్ మీరు మీ అభిమానుల పైన దృష్టి పెట్టి నీ కొరకు కష్టపడ్డ కార్యకర్తలను ఆదుకోవడంలో కృషి పెట్టాలి కానీ మాజీ సీఎం జగన్ పై అంతా కుట్ర చంద్రబాబు నాయుడుతో చేలు కలిపి షర్మిలమ్మతో చేలు కలిపి మీ ముగ్గురు జగనన్నను ఎదుర్కోలేక ఏదో ఒక విధంగా జగనన్న అభిమానులను సోషల్ మీడియా ఏదో జరిగిందని అందరినీ జైల్లో వేస్తూ మీ అధికారం ఉందని తప్పుడు కేసులు బనాయిస్తూ జగనన్నను అణగదొక్కాలని చూస్తే జగన్మోహన్ రెడ్డి పార్టీ పెట్టినప్పుడే ఎవరికి భయపడకుండా ఎన్నో కష్టాలు అవమానాలు పట్టించిన వ్యక్తి ఆయనకు కష్టాలకు భయపడి అవమానాలకు భయపడి వెనక్కి వెళ్లే నాయకుడు కాదు ప్రతి కార్యకర్తలు తన గుండెల్లో పెట్టుకొని చూసుకునే గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి పేదోడికి ఏదో ఒకటి చేయాలి పేదోని గుండెల్లో చిరస్థాయిగా నిలవాలన్నది జగనన్న ఆశయం అలాంటి ఆశయాన్ని మీరు ఏం చేయలేరు ఆయన పండగ తెలుగు ప్రజలు మన వెన్నె అంటూ ఉంటారు జగనన్న మీద మీరు ఎన్ని కుట్రలు పన్నినా మీ పతనం ఇక ముగుస్తుంది ఆయనపై తప్పుడు కేసులు పెట్టి జైల్లో పెట్టాలని చూస్తున్నారు అలాంటి ఆలోచనలు మానుకొని మీరు ఆంధ్రప్రదేశ్ లోని అబద్ధాల హామీలు చెప్పి తెలిసినటువంటి మీరు వాటిని నిరూపించుకొని ప్రజల మనసు తెలుసుకోండి అంతేకానీ ప్రతిపక్షమైనటువంటి వైఎస్ఆర్సిపి గా పగ పెంచుకోవడం మానేయాలని వైఎస్ఆర్ అభిమానుల తరఫున తెలంగాణ తరఫున హెచ్చరిస్తున్నాను అన్నారు.బొడ్డు ప్రవీణ్ ,చింతల జయరాజ్ ,శ్రీకాంత్ ,నాగరాజ్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,తమ్మడపల్లి గ్రామానికి చెందిన నిరుపేద మహిళా దొమ్మాత లచ్చవ్వ అకాల మరణం చెందగా కొమ్మూరి ప్రతాపరెడ్డి మరియు నూకల బాలరెడ్డి ఆదేశాల మేరకు లచవ్వ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ తరపున పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరెడ్డి ఆద్వర్యంలో పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ శాఖ తరపున 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. రానున్న రోజుల్లో ఆ కుటుంబానికి అండగా ఉంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రేణుక,కుమార్, కాశీ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.